**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌పై ముందస్తు చర్యలు చేపట్టటంలో జగన్‌రెడ్డి విఫలం అయ్యారని, తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా ఆయన తాడేపల్లి ప్యాలెస్‌ను వదలటం లేదని శాసన మండలి ప్రతిపక్ష నేతయనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించిందన్నారు.. రైతులు ఆందోళనలో ఉన్నా, జగన్‌రెడ్డి ప్యాలెస్ వీడి బయటకురావటం లేదన్నారు.. తుఫాన్‌పై వారం నుంచే హెచ్చరికలు ఉన్నా అధికార యంత్రాంగాన్ని , ప్రజలను అప్రమత్తం చేయటంలో జగన్‌రెడ్డి విఫలమయ్యారన్నారు.. బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం, పునరావాసంతో పాటు చివరకు మంచినీరు కూడ సరఫరా చేయలేక చేతులెత్తేశారన్నారు.. తుఫాన్‌పై తూతూమంత్రంగా సమీక్ష చేసి జగన్‌రెడ్డి చేతులు దులుపుకున్నారన్నారు.. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగానీ, సాగునీటి శాఖ మంత్రిగానీ, ప్రజలు, రైతుల గోడు పట్టలేదన్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.7వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులను రైతులు కోల్పోయారన్నారు.. ముఖ్యంగా కోతదశలో ఉన్న వరి కుప్పలపైన, ఆరబోసిన వరి తీవ్రంగా దెబ్బతిందన్నారు. కోత కోసిన చోట వరిపనలు నీటిలో తేలియాడుతూ రైతులనుకన్నీటిలో ముంచాయన్నారు.. పొగాకు, పత్తి, మిర్చి, శనగ, అరటి, బొప్పాయి, మినుము, అపరాల పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. 8 జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ఇంటికో భోజనం పొట్లం వచ్చి సరిపెట్టుకోవటం జగన్‌రెడ్డి అసమర్థత పాలనకు నిదర్శనమన్నారు. పలుచోట్ల బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించటంలో నిర్లక్ష్యం చూపారన్నారు. విద్యుత్‌ను పునరుద్ధరించటంలోనూ విఫలమయ్యారని అన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు, గోనె సంచులు పంపిణీ చేయలేదనానరు..

రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతిఒక్కరూ అలర్ట్‌గా ఉండాల్సిన ఈ విపత్తుపట్ల జగన్‌రెడ్డి మొద్దునిద్ర పోతూ, రైతు కష్టాన్ని వదరపాలు చేశారన్నారు. ఇప్పటికైనా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవటంతోపాటు, బాధితులకు అండగా నిలవాలన్నారు.



స్నేహితుల్ని ఎన్నుకోడానికి వెనుకా ముందు ఆలోచించు. ఎన్నుకున్న తర్వాత వారితో స్నేహం దృఢంగా కొనసాగేటట్టు చూడు.

-సోక్రటీస్

# తుఫాన్‌లతో అల్లాడుతున్న అన్నదాతలు

సాంకేతికంగా ఎంత అభివృద్ధిచెందినా మరెన్నో కొత్త విషయాలు కనుగొన్నా, కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచక తప్పని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. వాన రాకడ, ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు వరదలకు సంబంధించిన ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం ముందుగా అందివ్వలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో కొంతమేరకైనా వాన రాకడా పోకడ గుర్చి ముందస్తుగా సమాచారం అందివ్వగలుగుతున్నా మనదేశ వాతావరణ శాస్త్రజ్ఞులు ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదనే విమర్శలున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా సమాచారం అటుంచి జరుగుతున్న నష్టాన్ని కట్టడి చేయలేకపోతున్నారు. తుఫాన్‌లు,వర్షాలు, వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతులనేది నిర్వివాదం. మిగిలిన వర్గాలపై తుఫాన్‌లు, వరదల ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది వ్యవసాయ రంగానికి మాత్రమే.అయితే ఆ రంగంపైపడిన ఆ ప్రకృతి విలయ ప్రభావం వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడక తప్పదు.ప్రస్తుతం అటు తమిళనాడు, ఇటు తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న మిచాంగ్ తుఫాన్ భారీ నష్టాన్నే చేకూర్చిందని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాల్లో దాదాపు జనజీవనమే స్తంభించిపోయింది. రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలు 80నుంచి 100కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదుర గాలులు పట్టణాలు, పల్లెలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. నెల్లూరు జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రకాశం, బాపట్ల, గోదావరి జిల్లాలు కాకినాడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఇక తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో ఈ తుఫాన్ భారీ బీభత్సమే సృష్టించింది. లోతట్టు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ట్రాక్టర్లతోపాటు పడవలు, ఇతర రవాణా వాహనాల్లో దాదాపు ఐదువేల మంది సిబ్బంది పలు ప్రాంతాల్లో జరుగుతున్న సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పటివరకు తుఫాన్‌వల్ల ఒక హెడ్‌కానిస్టేబుల్ తోసహా పన్నెండు మంది మృతిచెందినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. మరో డజన్‌మంది వరకు గాయపడ్డారు. తెలంగాణలో కూడా ఈ తుఫాన్‌తో ఏర్పడ్డ వర్షాల వల్ల వ్యవసాయరంగానికి భారీ నష్టమే కలిగింది. వేలాది టన్నుల ధాన్యం తడిసిపోయింది.మరొకపక్క పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీగానే నష్టం వాటిల్లింది.మొత్తం మీద ఈ తుఫాన్‌ల వల్ల జరుగుతున్న నష్టాలను కొంత మేరకు నివారించగలుగుతున్నా ప్రణాళికబద్ధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వాతావరణంలో వచ్చే మార్పులతో తుఫాన్‌లు ఏర్పడుతున్నా వాటిని అడ్డుకోలేకపోయినా జరుగుతున్న నష్టాలకు అడ్డుకట్టవేయడంలో పాలకులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. అయితే ముందుగా సమాచారం ఇచ్చి ప్రాణనష్టాన్ని గతంలో కంటే గణనీయంగా తగ్గించగలిగారు.తుఫాన్‌ల గూర్చి అధ్యయనం యాభైయేళ్ల కింద ఆరంభమైనా రాకడా,పోకడా గూర్చి కొంత సమాచారం అందించగలుగుతున్నా నియంత్రించి నష్టాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి నేటికీ కొనసాగుతున్నది. అంతేకాదు తుఫాన్ గూర్చి ముందుగా హెచ్చరిస్తున్నారే తప్ప వాటి ప్రభావం ప్రజాజీవనంపై పడకుండా వాటి దిశను మార్చే శక్తి ఇంకా మన శాస్త్రవేత్తలు కనుగొనలేదు. 1961 నుంచి కృత్రిమ ఉపగ్రహాలు, శాటిలైట్లు అందుబాటులోకి వచ్చినా వాతావరణాన్ని అవగాహన చేసుకొని రాకపోకల రహస్యాలను కొంతమేరకు కనుగొంటున్నారు. తుఫాన్‌లు ఎక్కువగా బంగాళాఖాతంలోనే ఆవిర్భవిస్తున్నట్లు వాతావరణ రికార్డులే వెల్లడిస్తున్నాయి. అరేబియా సముద్రంలో ఒక తుఫాన్ వస్తే బంగాళాఖాతంలో నాలుగుతుఫాన్‌లు వస్తున్నాయి.అయితే ఆ తుఫాన్‌లు తీరం దాటేటప్పుడు వీస్తున్న గాలులతో సృష్టిస్తున్న బీభత్సం అంతాఇంతాకాదు. అంతేకాక కొన్ని తుఫాన్‌ల కాలపరిమితి సగటు ఐదారు రోజులు మించి ఉండదు.కానీ శాస్త్రవేత్తలు ఊహించని విధంగా 31రోజులకు మించిపోయింది. 1994లో వచ్చిన టైఫూన్‌జాన్ తుఫాన్ 31రోజులుండగా 1971లో వచ్చిన తుఫాన్ హరికేన్‌జింజర్ 28రోజులు ఉంది.ఇక తుఫాన్‌లతో వీస్తున్నగాలులు పరిశీలిస్తే ఎంతటిబీభత్సం సృష్టిస్తున్నాయో తెలుస్తుంది.1977నవంబర్ 19న వచ్చినతుఫాన్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరిచిపోలేనిది. అది సృష్టించిన బీభత్సం నుండి దివిసీమ ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. అప్పుడుగంటకు 260కిలోమీటర్ల వేగంలో గాలులు వీయడంతో సముద్రం ఉప్పొంగి ఊర్లకు ఊర్లనే ముంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే ఆ తుఫాన్ ఉన్నప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోతుంది.ఇక 200మీటర్లు దాటితే పరిస్థితి ఎలాఉంటుందో చెప్పక్కర్లేదు. తుఫాన్‌లు సృష్టిస్తున్న బీభత్సంతో సిరిసంపదలతో తులతూగే పల్లెసీమలు మరుభూమిగా మారిపోతున్నాయి. మానవజాతిమీద పగతో ప్రకృతి పిచ్చిబట్టిపంతంబూని దెబ్బగొడుతున్నట్టుగా ఉంటుంది.ఈ తుఫాన్‌లను కట్టడిచేయలేకపోయినా వాటివల్ల జరిగే బీభత్సాన్ని అడ్డుకునేందుకు కొన్నిదేశాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయి.తీరప్రాంతాల్లో దట్టమైనచెట్లను పెంచడం,ఇతర కార్యక్రమాలద్వారా ప్రాణ,ఆస్తి నష్టం తగ్గించేందుకు చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉంది.

చదరంగంలో వలెనే, జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## ప్రగతి భవన్ ఇక ప్రజాభవన్

**తెలంగాణ** రాష్ట్ర ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా పేరు మార్చడం సంతోషం. ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై రాష్ట్రముఖ్యమంత్రి ??గారిని అధికారులను, ప్రజాప్రతినిధులను కలవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత సమయంలో వినతి పత్రాలు స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలి. ప్రతి వినతి పత్రానికి తగిన పరిష్కారం సమాధానం సామాన్య మానవులకు కూడా లభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్‌జిల్లా

## ట్రైబల్ యూనివర్సిటీ

**తెలంగాణ** రాష్ట్రంలోని మేడారంలో ఉన్నటువంటి సమ్మక్క, సారలమ్మ జాతర రెండుసంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర ఇదే. అయితే ఇక్కడున్న గిరిజనుల ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. సోమవారం పార్లమెంటులో జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయం. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి ప్రజలకుమంచి ఉన్నతవిద్య అందుబాటులోకి వస్తుంది. అలాగే వారి కళలు,సంస్కృతి, సంప్రదాయాలపై పరిశోధనలుచేయడానికి, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడానికి బంగారు బాటలు పడనున్నాయి. కేంద్ర విశ్వవిద్యాలయం చేసే ఇతర కార్యకలాపాలు ఈ యూనివర్సిటీ నిర్వహిస్తుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## రైతులను ఆదుకోవాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ఎంతో మంది నష్టపోతున్నారు. పండించిన పంటలు చేతికి అందకుండానే నీటిపాలు కావడంతో రైతులు కృంగిపోతున్నారు.ఎన్నో ఇళ్లు కూలిపోవడంతో ప్రజల పరిస్థితి అయోమయంగా ఆందోళనగా ఉంది.ఎవరు ఆదుకుంటారాఅన్నట్లుగా ఉన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అంచనా వేసి అందచేయాలి.

-ఎన్.రామకృష్ణ,ఖమ్మం జిల్లా

## పెరుగుతున్న సైబర్ నేరాలు

**ప్రస్తుతం** అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో సోమవరాం వెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొంత మెరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులుకృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంతమంది నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నారు. దీనివల్ల చాలామంది నష్టపోతున్నారు.కావునా అందరూసైబర్ నేరాలు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-గొట్టిముఖ్ఖల ప్రియాంక, ములుగు జిల్లా

## ఎన్నికల గంట మోగింది

**సింగరేణిలో** గుర్తింపు సంఘం ఎన్నికల గంట మోగింది. ఇది రిటైర్డ్ ఉద్యోగులకు ఒక సదవావకాశమని భావిస్తున్నారు. ఎందుకంటే ప్రతి రిటైర్డ్ ఉద్యోగులు స్థిర నివాసం ఏర్పరుచుకొని ఉన్నారు.వీరి సంతానం డిపెండెంట్ ఉద్యోగాలు కూడా చేస్తూ ఉంటారు. కూడా కావున పెన్షన్ పెంపుదల, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాల కోసం ఓట్ల కోసం వచ్చే కార్మిక సంఘాల విజ్ఞప్తిచేసి వారిపై ఒత్తిడి పెంచాలి.అంతేకాక పనిచేస్తున్న ఉద్యో గులు కూడా సమస్యలు అర్థం చేసుకొని సాధించుటకు బాధ్య తగా సహకరించాలి. దాదాపు అన్ని సంఘాల నాయకులు అందరూ రిటైర్డ్ అయిన వారే.

-దండంరాజు రాంచందర్‌రావు, రాంగుండం

## కాంగ్రెస్‌వైపు మళ్లిన ప్రజలు

**తెలంగాణ** రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసింది. రాష్ట్ర ప్రజల గాలి ఈసారి కాంగ్రెస్ వైపు మళ్లింది. మార్పు కోరుకుంటున్నాం అని బల్లగుద్ది ఓట్లు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిపాలనకు దూరం అయిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాటి నుండి కూడా ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోయింది. కానీ ఇన్నాళ్లకు ఆ అవకాశం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కి అందించారు.

-గిరిపట్ల, యాదాద్రి భువనగిరిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈ గెలుపు మరో మలుపు కావాలి..

*కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని బడుగు బలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు. నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడి పాలన సాగించాలి. దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలా శుభసూచకం.*

డా.యస్.విజయ కుమార్

హోరాహోరీగా జరిగిన తెలంగాణ ఎన్నికల సమయంలో చివరికి కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించింది. వాస్తవానికి ఈ పోటీ ప్రధానంగా కెసిఆర్, రేవంత్‌రెడ్డి మధ్యనే నడిచిందని చెప్పవచ్చు. బిఆర్‌యస్‌లో కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులను ప్రధాన బ్యాట్స్‌మన్‌లుగా చెప్పవచ్చు. పోతే కాంగ్రెస్‌లో బ్యాట్స్‌మెన్ అందరూ 'సూపర్'లే అయినా క్రెడిట్ మాత్రం టీం కెప్టెన్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. ఇప్పటివరకు కెసిఆర్ నోరే ఆ పార్టీకి విజయం చేకూరుస్తూ వచ్చింది. ఈసారి ఆ గొంతుపై రేవంత్ నోరే విజయం సాధించింది. ఎందుకో ఈసారి కెసిఆర్ మాటల తూటాలు అసలు ప్రేలలేదు. ఆ మాటల్లో కరుకుదనం లేదు. రెచ్చగొట్టే పిచ్ లేదు. ప్రసంగాలన్నీ చప్పగానే సాగాయి. మరి కాంగ్రెస్‌కు ప్రధాన సారథులు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలే. కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్ ఠాగూర్ కూడా చక్కగా సమన్వయం చేశారు. పోతే ఈసారి కాంగ్రెస్ ప్రధాన అంశంగా కెసిఆర్, కెటిఆర్,హరీష్, కవితలపై అవినీతి ఆరోపణలే ఎక్కువగా సంధించారు. ఎన్ని ఆరోపణలున్నా ఎన్నికల ప్రచారంలో మాత్రం కెసిఆర్ కుటుంబం అంతా తమ శక్తి మేరకష్టపడ్డారు. అందులో ఏ మాత్రం సందేహం లేదు. కాకుంటే జనాల్ని ఎక్కువగా రేవంతే ఆకర్షించాడు. కెసిఆర్,పార్టీపై నిప్పుల్నే కురిపించారు.రేవంత్ సభలకు జనం తండోప తండాలుగారావడం, రేవంత్ ప్రసంగాన్ని చివరివరకు ఆసక్తిగా వినడం మనం దరం చూశాం. బిఆర్‌యస్ అపజయాలకు అనేక కారణాలు తోడ్పడ్డాయి. ఆ మైనస్‌లే కెసిఆర్ సంక్షేమ పథకాల్ని కూడా మైనస్‌గా మార్చేశాయి. అవినీతి ఆరోపణలే చాలా విస్తృతంగా జనంలోకి ప్రాకిపోయాయి.అందువల్ల రైతుబంధు, దళిత బంధు లాంటి ఎన్నో మంచి పథకాల్ని కూడా ఓటర్లు తిప్పికొట్టారు. బిఆర్‌యస్ పార్టీని బంగాళాఖాతలంలో పడేస్తానన్న రేవంత్ శపథం నెరవేరింది. ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్న కెసిఆర్ కుటుంబ ప్రయత్నాలన్నీ బూడిదిదలో పోసిన పన్నీరే అయింది. కెసిఆర్ దొరతనం, ఎవర్నీ కలవకపోవడం, మంత్రులకు కూడా దర్శనం ఇవ్వకపోవడం, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం, జాతీయ పార్టీగా టి.ఆర్.యస్‌ను మార్చాక అవినీతి డబ్బంతా అన్ని రాష్ట్రాలకు పంపిస్తున్నాడన్న విమర్శ,కవితపై మద్యం కుంభకోణం, భూ సెటిల్మెంట్స్‌లో అధికార పార్టీ నేతలు వేల కోట్లు సంపాదించారన్న ఆరోణలు, బంగారు తెలంగాణ కేవలం నానుడిగానే మిగిలిపోవడం, నిరుద్యోగ సమస్య పెరిగిపోవడం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల స్కాం,వేల కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న సెక్రటేరియట్‌కు కెసిఆర్, రాకపోవడం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పరచిన 'ధరణి'లో కూడా లొసుగులు తలెత్తడం, కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్న ప్రచారం మేడికొండ రిజర్వాయర్ కుంగిపోవడం లాంటి అనేక అనేక కారణాలు బియర్ఎస్‌ను దెబ్బతీశాయి. పెద్ద ఓటమి కాకపోయినా అధికారాన్ని కోల్పోయేలా చేశాయి. కెసిఆర్‌గారు గతంలో చంద్రబాబు నాయుడు, వైయస్ఎస్ రాజశేఖర్‌రెడ్డి గార్ల లాగా రోజూ ఓ గంట ప్రజల్ని కలుస్తూ వారి సమస్యల్ని పరిష్కరిస్తూ ప్రజాభిమానం ఆకాశాన్నందుకొంటున్నాయి. ఇది సామాన్యులకు చాలా ఆగ్రహాన్నే తెప్పించింది. రియల్‌ఎస్టేట్ పెరిగిందని అన్ని సభల్లో గొప్పగా చెప్పుకోవడం సామాన్యులకు, మధ్యతరగతి వారికి అసలు నచ్చలేదు. కెసిఆర్ కుటుంబంలో అంతో ఇంతో జనాలకు అందుబాటులో ఉంటూ మాస్ లీడర్‌గా పేరొందిన వ్యక్తిగా హరీష్‌రావు గారినే చెప్పవచ్చు. ప్రెస్ మీట్స్‌లో కెసిఆర్‌ను పాత్రికేయులు ప్రశ్నిస్తే వారిని గద్దించడం కూడా పాత్రికేయుల్లో కాస్తా వ్యతిరేకత కనిపించింది. ఇక హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో గెలిచిన సీట్లు బిఆర్‌ఎస్‌కు కొద్దిగా ఊరట నిచ్చిందనే చెప్పవచ్చు. ఇందుకు భిన్నంగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలే కనిపించింది. కాంగ్రెస్‌కు తొలిగెలుపునిచ్చిన అశ్వారావుపేటలో 30వేలకు పైగా ఆధిక్యత రావడం ఆ పార్టీకి మంచి భోణీఅనే చెప్పవచ్చు.



కొండా సురేఖ, సీతక్క, లాంటి వాళ్ల ఫలితాల అనంతరం చాలా ఘాటుగా కెసిఆర్ దొరల పాలన పోయిందంటూ విమర్శించారు. కాంగ్రెస్ విజయ కిరీట ధారణ ముమ్మాటికీ రేవంత్‌దే! కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు ఎంతోమంది ఎన్ని అడ్డంకులు సృష్టించినా, మనోవేదన కలిగించినా అన్నింటికి తట్టుకొని కొండంత నిబ్బరంతో చివరి వరకు నిలవగలిగాడు. పార్టీని విజయంవైపు నడపగలిగాడు. అసలు కాంగ్రెస్ పార్టీకి ఒకప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణంపోయగా, నేడు రేవంత్‌రెడ్డే ప్రాణం పోశాడు. రేవంత్ ఒక్క చేత్తో అశ్వాల్ని పరిగెత్తించాడు. గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల్ని తన వారైనా పక్కన పెట్టేశాడు. చిత్తశుద్ధితో అందరి గెలుపుకోసం శ్రమించాడు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు అంతర్గతంగా చేసినా ధైర్యంగా ఎదరొడ్డి నిలిచాడు. కాంగ్రెస్ అధిష్టానం పంపిన పరిశీలకులందరూ కూడా రేవంత్‌రెడ్డికి అండదండలందించారు. తన కుమార్తె పెళ్లి సమయంలో తనను కెసిఆర్ ఓటుకు నోటు కేసులో అరెస్టు చేయించాడన్నకోపం, కసి,రేవంత్‌ను బెబ్బులిగా మార్చాయి. వాస్తవంగా కెసిఆర్ భూ కుంభకోణాల, టెండర్లలో అవకతవకలు గూర్చి రేవంత్‌రెడ్డి అనేక సందర్భాల్లో జి.ఓలతో సహా ప్రెస్‌మీట్స్ పెట్టి బహిరంగ పరిచాడు. పత్రికల్లో పూర్తిగా అవి ప్రచురించకపోయినా టీవీలో వస్తున్నప్పుడు వీక్షకులు చాలా ఆసక్తిగా చూసేవారు. రేవంత్ మాటలకు బహిరంగ సభల్లో పెద్దఎత్తున విజిల్స్, చప్పట్లు జనాల్లో కనిపించేవి. బిఆర్‌యస్ బహిరంగ సభల్లో ఎందుకో ఆ ఉత్సాహం కనిపించేవి కావు. అప్పుడే జనం నాడి కొద్దిగా తెలిసిపోయింది.కెసిఆర్ తన పథకాలే తమని గెలిపిస్తాయన్న ధీమాతో కెసిఆర్ పోరాడాడు. కానీ విజయం తన నమ్మకాన్ని వెక్కిరించింది. కేవలం సంక్షేమ పథకాలే పాలకుల్ని తిరిగి గద్దె నెక్కిస్తాయన్న నమ్మకం ఈ ఎన్నికల్లో తప్పని తేలింది. రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, నాగం జనార్థన్ రెడ్డి లాంటి వారు చివరిగా తెలుగుదేశాన్ని వదలి బిఆర్‌యస్‌లో చేరడం వాళ్లను నైరాశ్యంలో పడేసుంటుంది. త్వరలో జరిగే అన్ని రాష్ట్రాల్లోనూ సంక్షేమ పథకాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్నంత కాలం ఆ పార్టీ తెలంగాణలో రెండవ స్థానంలో ఉందన్న విషయం అందరూ అంగీకరించాల్సిందే. మరి దురదృష్టం ఆ బిజెపి, అధిష్టానం ఉన్న పళంగా రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని నియమించి తమ గొయ్యి తామే తవ్వుకున్నారు.అంతేవేగంగా ఆ పార్టీ గ్రాఫ్‌పడిపోయింది. ఇదే అదునుగా రేవంత్‌పార్టీని పరుగులెత్తించాడు. అటు బిజెపిని ఇటు టిఆర్‌యస్‌ను రెండింటినీ తొక్కుకెళ్లాడు. బిజెపి పతనానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయి. లిక్కర్‌స్కాంలో కవితను అరెస్టు చేయకపోవడం వెనుక బిజెపి పై ఓటర్లలో అనుమానాలు తలెత్తాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయని రేవంత్ కూడా చెప్పుతూ రావడం వాస్తవానికి దగ్గర అనిపించాయి. దీనికి జోడీగా ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ ఆడిన స్వాముల కథకూడా అటకెక్కించిన కెసిఆర్ బిజెపిలపై తిరిగి విమర్శలు చేయకపోవడం అందర్నీ ఆశ్చర్యపరించింది.వాళ్లిద్దరి మైత్రి బహుళ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. వీటన్నింటి కారణంగా బిజెపి పరిస్థితి అత్యంత దయనీయమైన స్థితికి చేరుకొంది. అందుకే బెంగళూరులోలాగా మోడీరోడ్‌షో చేసినా, ఊరూరా తిరిగినా, చెడ్డా, స్మృతీ ఇరానీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ లాంటి బిజెపి హేమాహేమీలు తెలంగాణలో బలపం కట్టుకుని తిరిగినా ఆ పార్టీ చతికిలపడింది.కాంగ్రెస్ నాయకులు ముఖ్యంగా రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క మొదలగు వారి పాదయాత్రలు కూడా కాంగ్రెస్ విజయానికిఎంతో తోడ్పడ్డాయి.ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ పథకాలు కూడా జనం ఆమోదించారు.గ్యాస్ సిలిండర్ ధర రూ.500 మహిళలకు బస్సుల్లోఉచిత ప్రయాణం లాంటి పథకాలు మహిళల్ని ఎక్కువగా ఆకర్షించినట్లున్నాయి. కాంగ్రెస్‌పార్టీ యాడ్ ఫిల్మ్ చాలా చక్కగా అందర్నీ ఆలోచించేలా ఉండి ఓటర్లను చైతన్యపరిచాయి. ఫలితాలు వెలువడ్డాయి. బిఆర్‌యస్ మరీ కృంగిపోకుండా,కాడె పడేయకుండా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర వహించాల్సి ఉంటుంది.ఇకనైనా తమలోనిలోపాల్ని దిద్దుకొని ముందుకు నడవాలి. కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిర్మ రాజ్యం తెస్తామని బడుగుబలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు.నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడిపాలన సాగించాలి.దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలాశుభసూచకం. ◆

# దేశభద్రతలో పౌర విమానయాన పాత్ర

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం డిసెంబరు 7న ప్రపంచదేశాలన్నీ అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటాయి. ఈ రోజున ప్రపంచ దేశాల్లో పౌర విమానయాన రంగం విమాన రవాణా, ప్రపంచ అభివృద్ధిలో విమాన రంగం పాత్ర వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు జరుపుతారు. అయితే చాలా మందికి ఇలాంటి రోజు ఒకటి ఉంటుందని తెలియదు. ముఖ్యంగా భారత్ లాంటి వర్ధమాన దేశాల్లో పౌరవిమానయాన దినంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అంతంత మాత్రమే. విద్యార్థులు, ప్రజలకు ఈ రోజు చరిత్రలో ఉన్న ప్రాధాన్యం ఎందుకో తెలిసే అవకాశం ఉండడం లేదు. అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని యేటా డిసెంబరు 7న ప్రపంచ వ్యాప్తంగా సామాజిక,ఆర్థికాభివృద్ధి కొరకు పౌరవిమానయానం ప్రాముఖ్యతను హైలైట్ చేయాలనే లక్ష్యంతో జరుపుకుంటారు. వాయు రవాణా భద్రత, సమర్థతను ప్రోత్సహించడానికి వాయు రవాణాలో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ పాత్ర గురించి అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ఇంటర్నేషనల్ ఫర్ ఏవియేషన్ సేఫ్టీ ప్రమాణాలను అభివృద్ధి చేసే బాధ్యత ఐక్యరాజ్యసమితిపై ఉంది.పౌర విమారామకిష్టయ్య సంగనభట్ల సహకారం, విమానయాన సంస్థ 1947 ఏప్రిల్ 4న ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం కెనడాలో ఏర్పాటుచేశారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కన్నా ముందు ఇంటర్నేషనల్




కమిషన్ ఫర్ ఎయిర్ నావిగేషన్ ఉండేది. దీని మొదటి సదస్సు 1903లో జర్మనీ దేశ రాజధాని బెర్లిన్‌లో జరిగిన రెండవ సదస్సులో 27 దేశాలు హాజరయ్యాయి. 1912లో లండన్‌లో జరిగిన మూడవ సదస్సులో విమానాల ఉపయోగం కోసం మొదటి రేడియో కాల్‌సైన్‌లను కేటాయించింది. 1944 డిసెంబరు 7న చికాగోలో జరిగిన సదస్సులో అంతర్జాతీయ పౌర విమానయాన ఒప్పందం కుదిరి, చికాగో సదస్సు ఒప్పందంపై 52 దేశాలు సంతకం చేశాయి. 26వ దేశం 1947 మార్చి 5న సదస్సును ఆమోదించింది. దీని ఫలితంగా పిఐసిఎఒ స్థానంలో 1947 ఏప్రిల్ 4న ఐసిఎఒ శాశ్వత సంస్థగా స్థాపించబడింది. 26దేశాలు ఈ సమావేశాన్ని ఆమోదించినప్పుడు శాశ్వత సంస్థ ఏర్పడుతుందనే ఒప్పందం ప్రకారం 1945 జూన్ 6న ఐసిఎఎన్ స్థానంలో పిఐసిఎఒ పని చేయడం ప్రారంభించింది. 50వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. వైమానిక భద్రత విషయంలో ఐసిఎఒ నాయకత్వ పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వైమానిక భద్రతను పెంపొందించడం ఈ సంస్థ పూర్తిస్థాయి లక్ష్యం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రపంచ వాతావరణ సంస్థ, ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ యూనియన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తోసహా ఇతర యుఎన్ సభ్యులతో కలిసి పనిచేస్తుంది.2020 నుండి 2023 వరకు ప్రపంచ పౌర విమానయాన రంగ అభివృద్ధికి సరికొత్త కల్పనను జోడించడం ప్రధాన థీమ్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ◆

# సమ్మిళిత ఆర్థికాభివృద్ధా? సంక్షేమ పథకాలా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

సంక్షేమపథకాలతోనే మేంమంత్రులు, ముఖ్యమంత్రులు,ప్రధాన మంత్రులు కూడా అయిపోతామంటే కుద రదని మన పాలకులు తెలుసుకుంటున్నారు. సంక్షేమ పథకాలు పేదలందరినీ కలుపుకొని పోలేవు అందరికీ అందవు అదే ఆర్థికాభివృద్ధి అయితే ఏదో ఒక రూపంలో పేదలు ఉద్యోగులు ప్రజలందరూ మమేకంకాగలరు. అప్పుడు ప్రభు త్వాలు దేశాభివృద్ధిని అభిలాషణీయ స్థాయిలో వృద్ధిని సాధిం చి పాలించవచ్చు. అలా లేని ప్రభుత్వాల బలహీనతలే వాటి పరాజయానికి కారణాలవుతున్నాయి. ఆర్థికాభివృద్ధిని సాధిం చేందుకు దానిని నడిపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉండాలి. వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రభుత్వ అదుపు ఆజ్ఞలలో పనిచేసే వారు భయం, భద్రతతో కూడా ఉండేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలవారు. కార్యనిర్వాహక దక్షత ఉన్న వారు.వాళ్లు లేకుండా నాయకులే పాలన సాగిస్తామంటే వారి సంక్షేమపథకాలే అలా మరల వారిని గెలిపించేస్తాయంటే అలా కుదరడం లేదు. ప్రజలకు తామే దేశాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నామని ఉపాధి ఆదాయాలు అభివృద్ధి అంతా మేమే చేస్తున్నామని తల ఎత్తుకొని తిరిగే వ్యవస్థ ఉండాలి. తలదించుకొని ఉచితాలు పొందేవారు దేశం లో వాళ్లకి వారు ఎక్కడున్నారో తెలియదు ఏమి చేయాలో తెలియదు. అప్పుడప్పుడు పాలకులు కూడా పరాయజయం పొందాల్సిందే. తరచుగా ప్రభుత్వాలు మారుతుంటాయి. ఇటువంటి పరిస్థితులలో సంతులిత వృద్ధి లేదు సమ్మిళిత వృద్ధి లేదు నిరంతర వృద్ధి అసలే లేదు. ఎందుకంటే దేశా భివృద్ధి వ్యూహంలో అందరిపాత్ర లేదు.తెలంగాణలో ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన 9 సంవత్సరాలపైగా లక్షల కొలదీ లబ్ధిదారులు పథకాలు అనుభవించినా ఆ ప్రభుత్వం ఓడిపోయింది. 43.70 లక్షల పెన్షన్లు, 68.9 లక్షల మందికి రైతుబంధు పథకం, నాలుగు లక్షల మందికి గొర్రెల కుటుంబాలకు సహాయం 38,000 మందికి దళిత బంధు పథకం 1.20 లక్షల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు ఇంత మంది లబ్ధి పొందినా ఇంకా ఎంతో మంది వాటిని పొందలేదని తెలుస్తుననది. వాళ్లు ఎవరికిడాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడుకుతెరువు ఎలా? అందుకే సంక్షేమ పథకాల ద్వారా అందరూ అభివృద్ధి పథంలో ఉండరు. అప్పుడు ప్రభుత్వాలు కూలిపోతాయి, దేశాభివృద్ధి ఒడిదుడుకులకు గురై సమాజం అస్తవ్యస్తమవుతుంది. శాంతి సౌఖ్యంతో సమాజం అభివృద్ధి జరగాలి దానికి కావాల్సిన ప్రభుత్వం యంత్రాంగం ఉండాలి. స్టేట్ సమర్థవంతంగా పని చేయాలి. అలాపని చేయాలంటే ప్రభుత్వాలు తమ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి పరచుకుంటూ ఉండాలి. ప్రభుత్వ యంత్రాంగం అంటే ముఖ్యంగా సివిల్ సర్వెంట్స్ టెక్నోకార్డ్స్ ఇంజినీర్స్ ప్రణాళికా నిపుణులు మొదలైనవారు. మన దేశంలో ఒక మిలియన్ జనాభాకు 1600మంది మాత్ర మే సివిల్ సర్వెంట్స్ ఉండగా అమెరికాలో 7500 మంది ఉన్నారు. జి20 దేశాలలో తక్కువగా సివిల్ సర్వెంట్స్ ఉన్న దేశం మనది. మొత్తం ఉద్యోగులలో మన దేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగస్తులు కేవలం5.77మాత్రమే ఇండోనేషియాలో అయితే 8.7 శాతం, చైనాలో 28 శాతం, ఫ్రాన్స్‌లో 20 శాతం, ఇరాక్‌లో 15 శాతం, అమెరికాలో 19 శాతం, ఇరాన్‌లో 37 శాతం, యునైటెడ్ కింగ్డమ్‌లో 24 శాతం ఇలా ప్రభుత్వ యంత్రాంగంలో పని చేసేవారు మన దేశంలో స్వలనపంగా ఉన్నారు. అదేవిధంగా డాక్టర్లు ఉపాధ్యాయులు పోలీస్ జడ్జెస్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్స్ ఇతర ప్రభుత్వ ఉద్యో గులు ఒక మిలియన్ జనాభాకు తక్కువ ఉద్యోగస్తులు ఉన్నది మన దేశంలోనే. ప్రభుత్వాలు దీనివలన నిస్సహాయతతో ఉండి ప్రైవేట్ సేవలను వాడుకోవడం జరుగుతున్నది. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కన్సల్టెనఈన్సీ సేవలపై ఖర్చుపెట్టింది. దీనికి కారణం ప్రభుత్వాల నిరుద్యోగులకు ఉద్యోగులకు ఇచ్చి పర్మనెంట్‌గా నియమించుకొని వారి సేవలను ఉపయోగించుకోలేనందున ఈ దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఉద్యోగస్తులు అంటూ ఉంటే ప్రభుత్వాలు బలంగా ఉండేవి. ఉదాహరణకు మన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో 7000మంది మాత్రమే ప్రొఫెషనల్ పని చేస్తుండగా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులో 22000 మంది ప్రొఫెషనల్ తమ సేవలను అందిస్తున్నారు. అలాంటప్పుడే ప్రభుత్వాలు దేశాభివృద్ధిని ఎలా చేపట్టగలవు. ప్రజలకు ఉచితాలు ఇచ్చుకుంటూపోతే ఆర్థికాభివృద్ధి విధానాలను రూపొందించుకోకుండా తాము పాలకులమని భ్రమలో ఉంటే ప్రభుత్వాలు కుప్పకూలక ఏమవుతుంది? అంతేకాకుండా మనదేశంలో జిడిపిలో పనుల శాతం కానీ జిడిపిలో ప్రభుత్వవ్యయం శాతంగానీ అతితక్కువగా ఉన్నదేశంమనది. పన్నులు వసూలుచేయడంలోనో వైఫల్యం ఫలితంగా ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సురీత్యా ఆర్థిక కార్యక్రమాలు చేపట్ట లేక ఆర్థికాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టలేకపోతున్న దేశం మనది.దీనికికారణం దేశంలో గుడ్ గవర్నెన్స్ లేకపోవడమే. గుడ్ గవర్నెన్స్ ఉండాలంటే ప్రభుత్వ యంత్రాంగం బలంగా ఉండాలి. దాని కోసం కావలసిన మేరకు ఉద్యోగ కల్పన జరగాలి. అన్ని రంగాలలో ఉద్యోగస్తులు పని చేయడం వలన తద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలు భర్తీ చేయకుండా కొంతమంది సలహాదారులతో పాల కులే పాలించాలంటే ఇది ఏమీరాచరిక వ్యవస్థకాదు. ప్రజాస్వామ్యం లో పాలకులు ఎంతో ఉద్యోగస్తులు అంతే. ఇరువురు కలిసి సమాజాభివృద్ధికి పనిచేయాలి వీరిద్దరూ పరస్పర పూరకాలు. ప్రత్నామ్యాయం కాదు.పనిచేసేదిఉద్యోగస్తులు దిశానిర్దేశం చేసేది పాలకులు. ఇరువురు కలిస్తేనే సమాజ శ్రేయస్సును పెంపొందించుకోవచ్చు. అలా లేదంటే ఇటు ప్రభుత్వాలకు అటు ప్రజలకు సంక్షోభాలే. ◆

# రాజకీయ చతురత అలవడని రాహుల్!

## డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం ప్రసావించిన కుమార్తె



**న్యూఢిల్లీ,డిసెంబరు6:** రాహుల్ గాంధీ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే వ్యక్తి రాజకీయాలపై ఆయన పరిణతి సాధించలేదని మాజీరాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారట. ఈ విషయాలను ఆయన కుమార్తె తన పుస్తకంలో ప్రస్తావించారు. గాంధీ-నెహ్రూ కుటుంబాల వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాహుల్‌గాంధీకి రాజకీయ చతురత మాత్రం అబ్బలేదని మాజీ రాష్ట్రపతి, కాంగ్రెస్ నేత ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారని.ఇదే విషయాన్ని ఆయన కొన్నేళ్ల క్రిందట డైరీలో రాసుకున్నాడట.తన తండ్రి జీవితంపై రాసిన పుస్తకంలో ప్రణబ్ కుమార్తె శర్మిష్ఠ అంశాన్ని ప్రస్తావించారు. 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమంబర్స్' పేరుతో శర్మిష్ఠ ఈ పుస్తకాన్ని రచించారు. బతికున్న రోజుల్లో తండ్రి చెప్పిన విషయాలు, ప్రణబ్ డైరీతో పాటు ఆయన రాజకీయ జీవితంపై అధ్యయనం చేసి ఆమె ఈ పుస్తకాన్ని రాశారు. అందులో నెహ్రూ-గాంధీ కుటుంబం పట్ల ఆయనకున్న వ్యక్తిగత ఆరాధన, రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికరమైన అంశాలను వివరించారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికర అంశాలను వివరించారు. రాహుల్ గురించి ప్రణబ్ తన డైరీలో రాసుకున్న అభిప్రాయాలను కూడా పుస్తకంలో ప్రస్తావించారు. 'రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు. అనేక ప్రశ్నలు సంధిస్తారు. కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు. 2013 జులైలో రాహుల్ ఓసారి మా ఇంటికి వచ్చారు. పార్టీ పునరుద్ధరణకు సంబంధించిన తన ప్రణాళికలను చెప్పారు. ఆయన సవాళ్లను ఎదర్కొగలరని అనిపించింది.

అయితే, ముందు కేబినెట్‌లో చేరి పాలనాపరమైన అంశాల్లో అనుభవం గడించాలని చెప్పా.కానీ నా సలహాను ఆయన వినిపించుకోలేదు' అని ప్రణబ్ నాటి సంగతులను తన డైరీలో రాసుకున్నారు. ఇక, 2013లో అప్పటి యూపిఎ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రతులను రాహుల్ మీడియా ముందు చించివేసిన ఘటనను కూడా శర్మిష్ఠ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ విషయం తెలియగానే ప్రణబ్‌ముఖర్జీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారట. 'రాహుల్ అసలు ఏమనుకుంటున్నారు?ఆయన కేబినెట్ సభ్యుడు కాదు. కెబినెట్ నిర్ణయాన్ని బహిరంగంగా చించివేయడానికి ఆయనెవరు? ప్రధాని విదేశాల్లో ఉన్నారు. తన చర్యలు ప్రధానిపై, ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆయనకు తెలుసా?'అని ఆరోజు ప్రణబ్ ఆగ్రహించినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత ప్రణబ్ తన డైరీలో..గాంధీ-నెహ్రూ కుటుంబాల అహంకారము రాహుల్‌కు వచ్చింది. కానీ వారి రాజకీయ చతురత ఆయనకు అబ్బలేదు అని రాసుకున్నారట. రాహుల్ అలా ఆర్డినెన్స్ పత్రాలను చించేయడంతోనే యూపీయే కూటమి మరింత పతనమైందని ప్రణబ్ అభిప్రాయపడ్డారు.'2014 ఎన్నికల్లో యూపిఎ ఓటమికి ఇది కూడా ఓ కారణమే. ప్రధానినే గౌరవించని వారికి ఎవరైనా ఎందుకు ఓటేస్తారు' అని ఆయన అప్పట్లో పార్టీకి తెలిపినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు.జైలు శిక్షపై కింద తీర్పు ఇచ్చినప్పటికీ పై కోర్టులో అప్పీల్ చేయడానికి వీలుగా 'ఆటోమెటిక్ సస్పెన్షన్'నిబంధనల 3 నెలల వరకు అమల్లోకి రాకూడదని ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఉండేది. ఈ నిబంధన 10న సుప్రీం కోర్టు కొట్టేసింది. అయితే ప్రజా ప్రతినిధులు కేసులు ఎగువ కోర్టులో పెండింగ్‌లో ఉండగా వారిపై అనర్హత వేటు వేయడానికి వీల్లేదంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ ప్రభుత్వం 2013 సెప్టెంబరు 24న ఆర్డినెన్స్ జారీ చేసింది.జైలుశిక్ష నేతలపై తక్షణం అనర్హత వేటు పడకుండా చూసేందుకు ఈచర్య చేపట్టింది. దీనిపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో 2013 సెప్టెంబర్ 27న రాహుల్ విలేకర్ల సమావేశంలో ఆ ఆర్డినెన్స్ ప్రతులను చించేశారు.



## అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయకపోతే నేనూ చేయనేమో: బైడెన్

**వాషింగ్‌టన్,డిసెంబరు6:** 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటికే ప్రస్తుతం మాజీ అధ్యక్షులు బైడెన్, ట్రంప్ రంగంలోకి దిగారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రచారం కోసం నిధులు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ట్రంప్ మరోసారి అధ్యక్షపదవి కోసం పోటీలో తాను కూడా పోటీ చేయకపోవచ్చని వ్యాఖ్యానించారు.ట్రంప్ పోటీలో లేకపోతే నేను పోటీచేస్తానో లేదో కచ్చితంగా తెలియదు. కానీ ఈ దేశం కోసం మాత్రం గెలవనివ్వం' అని బైడెన్ అన్నారు. ప్రస్తుత, మాజీ అధ్యక్షుడు అయిన బైడెన్, ట్రంప్ ..తాము ఎన్నికల బరిలో ఉన్నామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే .. ఇప్పటికే అంత్యంత వృద్ధులుగా నిలిచిన బైడెన్‌కు మరోసారి అవకాశం ఇస్తారా అన్నదానిపై భిన్నాభిప్రాయాలుఉన్నాయి. బైడెన్ వయసు అంశం ప్రధానం కానుంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి ట్రంప్ గెలిస్తే.. అమెరికాలో నిరంకుశ పాలనలోకి వెళ్లేప్రమాదం ఉందని ఆయన ప్రత్యర్థులు విమర్శలుచేస్తున్నారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ .. నేను మరోసారి అమెరికా అధ్యక్షుడు ఎన్నికైతే.. నియంతగా మారను. కానీ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు మాత్రం నియంతగా ఉంటాను అని వ్యాఖ్యానించారు.

## పాక్‌లో ఆగని ఉగ్రవాదుల హత్యలు

### హాఫీజ్ సయీద్ అనుచరుడి కాల్చివేత

**ఇస్లామాబాద్, డిసెంబరు 6:** వరుసగా జరుగుతున్న హత్యలతో పాకిస్థాన్ ఉగ్రవాదులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. గత కొంత కాలంగా కీలక ఉగ్రనేతలు గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హతమవుతున్నారు. తాజాగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అనుచరుడిని కొందరు వ్యక్తులు కాల్చిచంపారు. కరాచీలో డిసెంబరు 2వ తేదీ అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. సయీద్ అనుచరుడు హంజ్లా అద్నన్ తన ఇంటి బయట ఉండగా, కొందరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అద్నర్‌ను పాక్ ఆర్మీ రహస్యంగా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ చికిత్స పొందుతూ అద్నన్ మంగళవారం చనిపోయినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 2015లో జమ్మూకశ్మీర్‌లోని ఉదంపుర్‌లో బిఎస్ఎఫ్ సిబ్బంది కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడికి అద్నన్ సూత్రధారి. ఆ ఘటనలో ఇద్దరు బిఎస్ఎఫ్ జవాన్లు అమరులవ్వగా, మరో 13 మంది గాయపడ్డారు. ఇక 2016లో కశ్మీర్‌లోని పాంపోర్ ప్రాంతంలో సిఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలోనూ ఇతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘటనలో 8 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలపై భారత ఎన్ఐఎ దర్యాప్తు జరుపుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అద్నన్ తన కార్యకలాపాలు సాగించేవాడని, భారత్‌లోకి ముష్కరులను పంపిస్తూ దాడులు చేయించాడని నిఘా వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా, పాక్‌లో గత కొన్ని నెలలుగా వరుసగా కీలక ఉగ్రవాదులు హతమవుతున్నారు. ఈ వరుస హత్యలతో లష్కరే తోయిబాతో పాటు జైషే మహమ్మద్‌కు కూడా భారీ దెబ్బలు తగిలాయి. ఈ ముఠా అధినేతల దగ్గరి అనుచరులు, టాప్ కమాండర్లను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపుతున్నారు. దీంతో ఈ ఉగ్రమూకలకు భయం పట్టుకుంది. చాలా మంది రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నట్లు తెలుస్తోంది.

## దేశాన్ని ఏడిపిస్తూ..తాను కన్నీళ్లు పెట్టుకున్న కిమ్..



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 6:** ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కర్కశత్వం గురించి ప్రపంచానికి తెలుసు. కఠినమైన ఆంక్షలతో దేశ ప్రజలను తన అదుపాజ్ఞల్లో ఉంచుకున్న నియంత ఆయన. అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశ ప్రజల ముందు కంటతడి పెట్టుకున్నారు. దయచేసి ఎక్కువ మంది పిల్లల్ని కనాలని తల్లులకు చెబుతూ కన్నీళ్లు కార్చారు. ఉత్తరకొరియాలో గత కొంత కాలంగా జననాల రేటు క్షీణిస్తుండడంతో ఇటీవల దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో తల్లుల కోసం ప్రత్యేకంగా ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు కిమ్ మాట్లాడుతూ, 'జననాల రేటు క్షీణతను నిరోధించడం, పిల్లలకు సరైన సంరక్షణ అందించడం మన బాధ్యత. ఇందుకోసం మా ప్రభుత్వం తల్లులతో కలిసి పనిచేయాలని కోరుకుంటోంది' అని తెలిపారు. దేశంలోని తల్లులంతా మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతూ కిమ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయనప్రసంగం వినగానే సభలో మహిళలు కూడా భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రసంగం మధ్యలో కిమ్ కన్నీళ్లు తుడుచుకుంటున్న వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

అయితే గత కొన్నేళ్లుగా ఉత్తర కొరియా ఆర్థిక సంక్షోభంతో అల్లాడిపోతోంది. కరోనా వెలుగుచూసిన నాటి నుంచి కిమ్ తమ దేశ సరిహద్దులను మూసివేశారు. ప్రపంచంతో చాలా వరకు ఎలాంటి సంబంధాలు కొనసాగించడం లేదు. దీంతో వ్యాపార, వాణిజ్యాలు సాగక ఆర్థిక ఆర్థిక సంక్షోభం నెలకొంది. అక్కడ చాలా మంది తిండి, కనీస అవసరాలు తీరక పేదరికంలో మగ్గుతున్నట్లు గతంలో పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇలాంటి సమయంలో మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ తల్లులకు కిమ్ సూచించడం విశేషం. ఇదిలా ఉండగా, కిమ్ పాలనతో కఠిన శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్నచిన్న కారణాలకే అక్కడ మరణ శిక్షలు విధిస్తుంటారు. గతంలో దక్షిణ కొరియాకు చెందిన వీడియోలు చూశాడని ఓ వ్యక్తిని బహిరంగంగా చంపేశారు. ఇలాంటి సంఘటలెన్నో అక్కడ చోటు చేసుకున్నాయి. ఇలాంటి కఠిన ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ యువకుడు తన కుటుంబంతో కలిసి రహస్యంగా ఉత్తరకొరియా నుంచి పారిపోయినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. దీంతో ఇప్పుడా కుటుంబం కోసం కమ్ యంత్రాంగం తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలుస్తోంది.

## అణిచివేతకు గురైనవారికోసమే జమ్మూకాశ్మీర్ బిల్లులు

### లోక్‌సభలో హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** జమ్మూకాశ్మీర్‌లో గడచిన 70 ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి హక్కుల పరిరక్షణకోసమే ప్రభుత్వం నేడు కొత్త బిల్లులు తెచ్చిందని, వీటిద్వారా అణిచివేతకు గురయిన ప్రజలు, నిరాశ్రయులయిన వారికి చట్టసభల్లో తమ వాణి వినిపించుకునే అవకాశం కలుగుతున్నదన్నారు. జమ్ము కాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లు, జమ్మూకాశ్మీర్ పునర్విభజన చట్టంపై చర్చను ప్రారంభించిన హోంమంత్రి అమిత్‌షా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో కృషిజరుగుతున్నదన్నారు. వోటుబ్యాంకు రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఉగ్రవాదం కట్టడికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాశ్మీరీ పండిట్లు ఇకపై కాశ్మీర్ లోయను విడిచివెళ్లే అవసరం రాబోదని అన్నారు. ఉగ్రవాదం కారణంగా కాశ్మీర్‌ను వీడి వెళ్లిపోతున్న ప్రజలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని అన్నారు. 70ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి స్వేచ్ఛకోసమే ఈ బిల్లులు ప్రవేశపెట్టామని హోం మంత్రి చెప్పారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేసారు. దేశంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిని విస్మరించిన పార్టీఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని విమర్శించారు. ప్రధానినరేంద్రమోడీ నిరుపేద కుటుంబంనుంచే వచ్చారని, ఇపుడు ప్రధాన మంత్రి అయానయరని, ఆయనకు నిరుపేదలు, వెనుకబడిన వర్గాల బాధలు క్షుణ్ణంగా తెలుసునని అన్నారు. సమగ్ర చర్చల అనంతరం ఈ రెండుబిల్లులను లోక్‌సభలో ఆమోదించారు. జమ్మూకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా ఇద్దరు కాశ్మీరీ వలసకుటుంబాలకు చెందిన వారిని, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి ఒకరిని చట్టసభలకు నామినేట్‌చేసేందుకు వీలవుతుంది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, నియామకాలకోసం నిర్దిష్టమైన తెగలకు సంబంధించి భావసారూపనయతలను మార్చేందుకు జమ్మూకాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లును ఆమోదించారు. ఆరుగంటలపాటు చర్చ జరిగిన తర్వాత ఈ బిల్లులు ఆమోదం పొందాయి. కాగా జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 83 నియోజకవర్గాలుంటే ఈ బిల్లులో 90కి పెంచాలని నిర్ణయించారు. కాశ్మీర్ డివిజన్‌లో 46, జమ్ముడివిజన్‌లో 37స్థానాలు ఉండేవి. తాజా బిల్లులోకశ్మీర్ డివిజన్‌లో 47, జమ్ముడివిజన్‌లో 43కు పెంచినట్లు అమిత్‌షా వెల్లడించారు. ఆక్రమిత కాశ్మీర్ మనదేశంలోభాగమేనని అందుకే అక్కడ కూడా 24 స్థానాలను రిజర్వుచేసామన్నారు.

## దాడులకు ముందు భారీగా షార్ట్‌సెల్లింగ్..

### రూ.కోట్లు సంపాదించిన ఇన్వెస్టర్లు!



**హమాస్,డిసెంబరు6:** ఇజ్రాయెల్‌పై అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు చేసిన మెరుపుదాడి భీకరయుద్ధానికి దారితీసింది. ఈక్రమంలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.హమాస్ దాడి సమాచారం ముందే తెలిసినా కొందరు ఇన్వెస్టర్లు ఐదు రోజుల ముందు ఇజ్రాయెల్ కంపెనీ షెర్లను భారీగా కొనుగోలుచేశారట. అనంతరం వీటిద్వారా కోట్లను సంపాదించినట్లు సమాచారం. వీరిలో మిలిటెంట్లు కూడా ఉండవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.'ట్రెండింగ్ ఆన్ టెర్రర్' పేరుతో అమెరికా నిపుణులు చేసిన పరిశోధన నివేదికతో ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు మొదలు పెట్టారు.హమాస్‌దాడులకు ఇజ్రాయెల్ స్టాక్ మార్కెట్‌ల తీరుపై ట్రెండింగ్ ఆన్ టెర్రర్ పేరుతో అమెరికా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్ జాక్సన్ జూనియర్,కొలంబియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్‌జాక్సన్ జూనియర్, కొలంబియా యూనివర్సిటీకి చెందిన జోషువా మిట్‌సన అధ్యయనం చేశారు. వీటికిసంబంధించిన తాజా నివేదికను పరిశీలనకు ఉంచారు. ఇజ్రాయెల్ ఎక్స్చేంజ్ ట్రేడ్ ఫండ్ పరిశీలిస్తే సాధారణంగా రోజుకు ఏడువేల షెర్లు తగ్గిపోతాయని.. కానీ, అక్టోబర్ 2న మాత్రం ఈసంఖ్య ఏకంగా 2.27 లక్షలకు చేరినట్లు గుర్తించారు. ఈ తరహా షార్ట్ సెల్లింగ్ ఆర్థికంగా, గణాంకపరంగా అసాధరణమైనవిగా పేర్కొన్నారు. అమెరికా, టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్చేంజీల్లో నిర్దిష్ట ఇజ్రాయెల్ కంపెనీలనుంచి ఈ కొనుగోళ్లు కనిపించాయని అమెరికా పరిశోధకులు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై దాడి జరిగే ముందు రోజుకూడా టెల్ అవీవ్ స్టాక్ మార్కెట్లో ఈ తరహా విక్రయాలు భారీగా పెరిగాయని అన్నారు.హమాస్ మిలిటెంట్లకు దీన్ని ఆపాదించడం ఊహానిజమైతే అయినప్పటికీ..అలా జరగడానికి విస్తృత అవకాశాలూ ఉన్నాయన్నారు. దాడి గురించి ముందుస్తుగా తెలిసినవారే ఇలా చేసిఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు నిధుల సమీకరణ విషయంలో హమాస్ మిలిటెంట్లతో పాటు పాలస్తీనా అనుకూల ఉగ్రవాద సంస్థల క్రిప్టోకరెన్సీ వాడకాన్ని తాజా నివేదిక ప్రస్తావించింది. ఆగస్టు 2021 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్,హెజ్‌బోల్లా కలిపి 134 మిలియన్ డాలర్లుకు పైగా విలువ క్రిప్టోకరెన్సీలను తీసుకున్నారని తెలిపింది.వీరిలో హమాస్ ఉగ్రవాదులే 41 మిలియన్ డాలర్లు విలువైన క్రిప్టో కరెన్సీ సొంతం చేసుకున్నట్లు వెల్లడించింది.



## ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళల జాబితాలో నలుగురు భారతీయులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్‌కుచెందిన అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో ఈసారి నలుగురు ప్రముఖులు చేరారు. ఒకరు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోపాటు మరో ముగ్గురు మహిళలను ఫోర్బ్స్ ఎంపికచేసింది. 64 ఏళ్ల సీతారామన్ బిజెపిలో సీనియర్‌నాయకురాలు. ఆర్థిక, కార్పొరేట్ వనయవహారాల మంత్రిగా ఉన్నారు. రక్షణమంత్రిగాకూడాపనిచేసారు. దేశంలో రెండో మహిళా కేంద్రమంత్రిగా ఆమె రికార్డుసాధించారు. ప్రస్తుతం ఆమె 32వర్యాంకులో ఉన్నారు. ఈమెతో పాటే మరో ముగ్గురు మహిళా పారిశ్రామికవేత్తలు, సిఇఒలు కూడా ఫోర్బ్స్‌కు ఎంపికయ్యారు. వీరిలో ఒకరు యువ పారిశ్రామికవేత్త హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్మన్ అయిన రోష్నీనాడార్ మల్హోత్రా. బిలియనీర్ పారిశ్రామికవేత్తగా ఉన్న రోష్నీ దేశంలో మొదటిసారి ఒక ఐటి కంపెనీని పర్యవేక్షిస్తున్న మహిళాగా వచ్చారు. ప్రపంచంలోనిశక్తివంతమైన మహిళల్లో 54వస్థాయిలో ఉన్నారు. ప్రస్తుతం ఆమె 60వ స్థానంలో ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రస్తుత ఛైర్‌పర్సన్ 60ఏళ్ల సోమా మండల్‌ను కూడా ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళలజాబితాలో చేర్చింది. భువనేశ్వర్‌లో జన్మించిన ఆమె విద్యుత్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలు. 35 ఏళ్లపాటు అనుభవం ఉంది. నాల్కోలో కెరీర్‌ప్రారంభించి ఆ తర్వాత సెయిల్‌కు వచ్చారు. సెయిల్‌లో ఉత్తమ డైరెక్టర్, ఛైర్మన్‌గా కూడా ఆమెకు గుర్తింపు లభించింది. అలాగే శక్తివంతమైన మహిళల జాబితాలో 70 ఏళ్ల కిరణ్‌మజుందార్‌షా కూడా నిలిచారు. బయోకాన్ లిమిటెడ్, బయోకాన్ బయోలాజిక్స్ అధినేతగా ఆమె సుపరిచితురాలు. బెంగళూరు ఐఐఎంకు ఛైర్‌పర్సన్‌గా కూడా వ్యవహరించారు. శాస్త్రీయ పరిశోధనలు, రసాయన శాస్త్రంలో ఆమె చేసిన కృషికిగాను ఆమెకు ఆత్మర్ గోల్డ్‌మెడల్ లభించింది. ప్రస్తుతం ఫోర్బ్స్ ఆమెను అత్యంత శక్తివంతమైన మహిళగా 70వ ర్యాంకులో ఉన్నారు.

## పార్లమెంటుపై దాడిచేస్తానన్న 'పన్నూ'

### ప్రాంగణంవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి హద్దుదాటి వ్యాఖ్యలు చేశాడు.ఖలిస్తానీ ఉగ్రవాది,నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి భారత్‌పై బెదిరింపులకు పాల్పడ్డాడు. పార్లమెంట్‌పై దాడి చేస్తామంటూ అతడు విడుదల చేసిన వీడియో కలకలం సృష్టిస్తోంది. దీంతో ఢిల్లీలో అలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ నాలుగున మొదలైన ఈ సమావేశాలు డిసెంబర్22 వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో డిసెంబర్ 13 లోగా పార్లమెంట్‌పై దాడికి పాల్పడతామని పన్నూ చేసిన బెదిరింపులను.. భద్రతా సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. పార్లమెంట్ ప్రాంగణం భద్రతను కట్టుదిట్టం చేశాం. సమావేశాలు జరుగుతున్నప్పుడు.. మేం అత్యంత అప్రమత్తంగా ఉంటాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అనుమతించం. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని భద్రతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు.

అలాగే ఢిల్లీవ్యాప్తంగా కూడా భద్రతను పెంచినట్లు తెలిపారు. సరిగ్గా డిసెంబర్ 13నే 2001లో పార్లమెంట్‌పై దాడి జరిగింది. ఆదాడికి సూత్రధారి అయిన పన్నూ ప్రస్తుతం విడుదల చేసిన వీడియో దర్శనమిచ్చింది. తనను చంపేందుకు భారతదేశ ఏజెన్సీయే కుట్రచేశాయని, దానికి ప్రతిస్పందనగా ఈ దాడి ఉంటుందని బెదిరించాడు.

## పార్ట్‌టైం జాబ్ మోసాలు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం జాబ్ మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుంది. ఈ తరహా మోసాలకు కారణమవుతున్న వెబ్‌సైట్లపై కొరడా ఝుళిపించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు దాదాపు 100కు పైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటి శాఖ బ్లాక చేసింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. వ్యవస్థీకృతంగా మోసపూరిత పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై కేంద్ర హోం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ విభాగం ఇటీవల పరిశీలన చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ తరహా మోసాలు జరుగుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి వాటిని తక్షణమే బ్లాక్ చేయాలని ఐటి శాఖకు సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ఐటి శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కిపైగా వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ వెబ్‌సైట్‌లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు ఐటిశాఖ తమ ప్రకటనలో వెల్లడించింది.

డిజిటల్ ప్రకటనలు, చాటన మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు తెలిపింది. ఇలా ఆర్థిక మోసాల నుంచి వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీలు, విదేశీ ఎటిఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీలాండరింగ్ చేస్తున్నారని తాము గుర్తించినట్లు ఐటిశాఖ పేర్కొంది. అయితే ఈ వెబ్‌సైట్ల వివరాలను కేంద్రం వెల్లడించలేదు. ఇటీవల మహాదేశ్ బెట్టింగ్ యాప్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడే 22 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం విధించిన విషయం విదితమే. వాటిలో మహదేవ్, రెడ్డీ అన్న ప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి.



## చెన్నైలో మింగ్‌చౌ తుపానుకు 17 మంది మృతి

**చెన్నై, డిసెంబరు 6:** మింగ్‌చౌ తుపానుకారణంగా చెన్నై నగరంలో మొత్తం 17 మంది వరకూ చనిపోయారు. వీరిలో ఐదుగురిని ఇప్పటికీ గుర్తించాల్సి ఉంది. మరో ఆరుగురు కొట్టుకునిపోగా వారిలో ఒకరు ఐసిఎఫ్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్‌గా గుర్తించారు. కిల్‌పాక్‌లో ఆతడు వరదనీటిలో కొట్టుకునిపోయాడు. రుక్మాంగధన్ పోలీస్ క్వార్టర్‌లోని తన ఇంటికి తిరిగి వస్తుండగా కిల్పాక్ వద్ద అదుపు తప్పి వరదనీటిలో పడిపోయాడు. ఆస్పిరన్ గార్డెన్ కాలనీ వద్ద పక్కనే నడుస్తుండగానే ఈసంఘటన జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని గుర్తించి స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకు పంపించారు. ఇక్కడికి ఐదు పర్లాంగులదూరంలో ఉన్న రోడ్డు జంక్షన్‌లో మరో ఇద్దరిని కూడా వెలికితీసే పనులు చేపట్టారు. ఆజంక్షన్ సమీపంలో తవ్విన రోడ్డులో వారు పడిపోయారు. అక్కడికి సమీపంలోనే కంటైనర్‌ను ఉంచారు.

నిర్మాణ రంగ కార్మికులు ఈ కంటైనర్‌లో ఉంటున్నారు. వారిలో ముగ్గురిని రక్షించారు. చెన్నై నగరంలో ఇలా కొట్టుకునిపోయినవారి ఆచూకీని గుర్తిం చేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. సినీ నటులు ఆమీర్‌ఖాన్, విష్ణువిశాల్ వంటి వారినికూడా ఈ సహాయక చర్యల్లో రక్షించారు. మరోపక్క ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక కార్యక్రమాలో తలమునకలయి ఉన్నారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో పడవల్లో వెళ్లి పనులు చేపడుతున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# సమ సమాజ స్థాపకుడు అంబేద్కర్ - డిప్యూటీ సీఎం కొట్టు నివాళి



తాడేపల్లిగూడెం,డిసెంబర్ 6 ప్రభాతవార్త భారత రాజ్యాంగ రచన ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమ సమాజ స్థాపకుడిగా చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి మంత్రి కొట్టు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయులంతా గర్వపడేలా ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టేలా ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ స్థాపనకు అంబేద్కర్ రాజ్యాంగం దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నారని మంత్రి కొట్టు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగంలో సంస్కరణలు సంక్షేమ పథకాలు, వాలంటీర్లు, వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాటుపడుతున్నారు అన్నారు. భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ విజయవాడ నడిబొడ్డున నెలకొల్పుతున్నారన్నారు. సుమారు 500 కోట్ల రూపాయల వ్యయంతో వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ అంబేద్కర్ స్మృతి వనం చిరస్థాయిగా, చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. ప్రపంచ దేశాల నుండి ఎవరు మన రాష్ట్రానికి వచ్చినా అంబేద్కర్ స్మృతి వనాన్ని కనీసం ఒక్కసారైనా చూసి వెళ్లాలనే విధంగా అంబేద్కర్ స్మృతి వనం రూపుదిద్దుకుంటున్నారు. వచ్చే నెలలో ఇది ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందన్నారు. స్మృతి వనం ఏర్పాటుతో అంబేద్కర్ ఆశీస్సులు సీఎం జగన్ కు మెండుగా ఉంటాయని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైకాపా యూత్ లీడర్ కొట్టు విశాల్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తెన్నేటి జగ్జీవన్, చీకటిమిల్లి మంగరాజు, రామన్నగూడెం సర్పంచ్ చింతా వెంకటరావు, జోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి ఎకరాన్ని అధికారులు నమోదు చేయాలి.. - ముంపు వరి చేలప్రాంత పర్యటన



పాలకొల్లు ప్రభాతవార్త : తుఫాను ప్రభావంతో ముంపుకు గురి అయి నష్టపోయిన ప్రతి ఎకరానికి రెవెన్యు వ్యవసాయ అధికారులు నమోదు చేయాలని నిమ్మల రామానాయుడు డిమాండ్ చేసారు.. అయన బుధవారం తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు యలమంచిలి మండలంలో కాంబోట్లపాలెం, గుంపర్రు, చింత దిబ్బ, ఇలపకుర్రు తదితర గ్రామాల్లో పర్యటించారు. రైతులతో కలిసి మోటార్ సైకిల్ పై ముంపు గురైన వరి చేల ను, ధాన్యం రాశులను పరిశీలించారు. పొలం లోకి దిగి వర్షం నీటిలో నానుతున్న వరి వెన్నులను చూసారు. ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడాతు ధాన్యం తడిసిన, రంగు మారిన, మొలకలు వచ్చిన తేమ శాతం నిబంధనలను ప్రభుత్వం పూర్తిగా సడలించి కొనుగోలు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం తూకం లో మూడు నుంచి 8 కేజీలు వ్యవసాయ అధికారులే ఎగస్ట్రా అడుగుతున్నారని భరోసా కేంద్రాలు ఆదేశాలు ఇస్తున్నట్లు రైతులు చెబుతున్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతు కష్టానికి మినహాయింపు ఇవ్వాలే గాని విలువ కట్టి కొనుగోలు చేయడం అన్యాయం అన్నారు. అన్నదాతల పట్ల ప్రభుత్వానికి నిర్లిప్తత, నిర్లక్ష్యం వల్లనే చేతికి అందిన పంటను కోల్పోయి భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. వైసీపీ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాలలో మైనర్, మేజర్ డ్రైన్ల లో తట్ట మట్టి తీయక పోవడం వల్లన వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లిం నిమ్మల అన్నారు..







ఎంత కష్టం ఎంత కష్టం రైతన్నకు ఎంత నష్టం. నీరే పగబడితే నిలువునా మనిషి నీరైపోడా. వరదలు తుపానులు భారీ వర్షాలు చీడపీడలు కేళీ విత్తనాలు నకిలీ పురుగుమందులు దారుణమైన వడ్డీలు ఇలా ఒకటా రెండా ఒకదాని వెంట ఒకటి . అన్నీ బాగుంటే ధాన్యం కొనని దుస్థితి .ఒకవేళ కొన్నా కష్టం జమ కాని పరిస్థితి. ఇలా ఏళ్ల తరబడి రైతుకు కన్నీళ్లే శాపంగా నడుస్తున్న చరిత్ర. రైతన్న కష్టానికి ఏదీ భరోసా.... ప్రభాతవార్త ...ఏలూరు , పశ్చిమ

# తేమతో నిమిత్తం లేకుండా తడిసిన ధాన్యం కొనుగోలు డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 6 : ప్రభాతవార్త తుఫాను ప్రభావంతో భారీ వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. దీనికి తేమ శాతంతో నిమిత్తం లేదని స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకు నీట మునిగిన పల్లపు ప్రాంతాలను, పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. తేమ శాతంతో నిమిత్తం లేకుండా తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో సార్వా సీజన్ కు సంబంధించి 1,29,762 మెట్రిక్ టన్నులు ధాన్యం ప్రభుత్వం ఆర్ బి కే లు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇందులో 20 వేల మెట్రిక్ టన్నులు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని మంత్రి కొట్టు స్పష్టం చేశారు. భీమవరం రెవెన్యూ డివిజన్ లో 24,723.380 మెట్రిక్ టన్నులు, నరసాపురం రెవిన్యూ డివిజన్లో16,541.760 మెట్రిక్ టన్నులు, తాడేపల్లిగూడెం రెవిన్యూ డివిజన్లో 68,497 మెట్రిక్ టన్నులు...ఇలా మొత్తం1,09,762 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇందులో ఒక్క తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం మండలం నుంచి 19,000 మెట్రిక్ టన్నులు, పెంటపాడు మండలం నుంచి 28 వేల మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 47 వేల మెట్రిక్ టన్నుల వరకు ఒక్క తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచే ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తాడేపల్లిగూడెం రెవిన్యూ డివిజన్లో మెట్ట ప్రాంతం అధికంగా ఉండటంతో వరి కోతలు చాలావరకు పూర్తయ్యాయని, భీమవరం, నర్సాపురం రెవిన్యూ డివిజన్లో పూర్తిగా డెల్టా ప్రాంతం కావడంతో ఇంకా వరి కోతలు జరగవలసి ఉ ఒదన్నారు. రైతులెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, భారీ వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా తేమ శాతంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిబంధనలు సడలించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు.

**పురాతన డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణకు చర్యలు**

మెట్ట ప్రాంతంలో పురాతన డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుతం కనుమరుగైందని దానిని తిరిగి పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. మెట్ట ప్రాంతంలో వ్యవసాయం పూర్తిగా బోరు బావుల మీద ఆధారపడినందున పంట కాలువలతో పనిలేదనే దృక్పథంతో రైతులు నిర్లక్ష్యంతో అవి పూడుకు పోయాయన్నారు. ఇటువంటి తుఫానులు, వరదలు, భారీ వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ఆ పంట కాలువలు అవసరం తెలిసి వస్తుంది అన్నారు. పంట కాలువలు పూడుకుపోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు మెట్ట ప్రాంతంలో పొలాలు మునిగిపోతున్నాయి అన్నారు. దాని వలన పంట నష్టం సంభవించి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కాబట్టి బ్రిటిష్ వారి కాలం నుంచి మెట్ట ప్రాంతంలోనూ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఇటీవల నియోజకవర్గ సమీక్ష సమావేశం సందర్భంగా ఆనాటి డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన మ్యాపులను సేకరించడం జరిగిందన్నారు. వాటి ఆధారంగా ఎక్కడెక్కడ పంట కాలువలు, మురుగు బోదెలు వంటి డ్రైనేజీ వ్యవస్థ ఉందో గుర్తించి దానిని తిరిగి పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు. దీనికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్యను ఆయన ఆదేశించారు.



**రికార్డు స్థాయి వర్షపాతం నమోదు**

తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసినందున జిల్లాలో గడిచిన 24 గంటల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయిందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రకటించారు. మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు పశ్చిమగోదావరి జిల్లాలో 51. 63 సెంటీ మీటర్లు వర్షపాతం నమోదయింది అన్నారు. ఇందులో అత్యధికంగా పాలకొల్లులో 50.7 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా తాడేపల్లిగూడెంలో 19.3 సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది అన్నారు. ఆకివీడులో 28.8 సెంటీమీటర్లు, కాళ్లలో 26.2, ఉండిలో 23.8, భీమవరంలో 24.8, మొగల్తూరులో 25.7, గణపవరంలో 27.1, పాలకోడేరు లో 21.4, ఆచంటలో 27.8 సెంటీమీటర్లు, ఇరగవరం లో 27.5 సెంటీమీటర్లు, పెనుమంట్రలో 21.8, వీరవాసరంలో 27.6, నర్సాపురంలో 27.3 సెంటీమీటర్ల చొప్పున ఇలా అత్యధిక రికార్డు వర్షపాతం నమోదు అయిందని కొట్టు సత్యనారాయణ తెలియజేశారు.









తుఫాను అనంతరం నర్సాపురం నియోజవర్గంలో తెలుగుదేశం వైయస్సార్ పార్టీ జనసేన నాయకులు విస్తృతంగా ప్రకటించి రైతులను కలుసుకున్నారు. నష్టం అంచనాలను వేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభాతవార్త నరసాపురం


ఇండియన్ బ్యాంక్ | విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్. 0891-2568910

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు: ఋణగ్రహీత/తనఖాదారు(లు): 1. శ్రీ కనుమిల్లి రామినాయుడు, తండ్రి: వెంకటరావు, ఎమ్.ఐ.జి.-106, సుజాతనగర్, చినముషిడివాడ దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం -530051, హామీదారు: 2. శ్రీమతి కనుమిల్లి త్రిష, భర్త: రామినాయుడు, ఎమ్.ఐ.జి.-106, సుజాతనగర్, చినముషిడివాడ దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం -530051. హామీదారు/తనఖాదారు(లు): 3. శ్రీ కనుమిల్లి వీరవెంకట లక్ష్మి, భర్త: వెంకటరావు, ఎమ్.ఐ.జి.-106, సుజాతనగర్, చినముషిడివాడ దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం -530051.

డియర్ సర్ / మేడమ్

విషయం: మీ యొక్క SOD లోన్ అకౌంట్ నెం.6513928749 మరియు IND GECL లోన్ అకౌంట్ నెం.6887041499, మరియు IND GECL 1.0 లోన్ అకౌంట్ నెం.7197692948, ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్ - గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అకౌంట్ నెం. | పరిమితి (రూ. లక్షలలో) | తేది. 12-11-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1. | SOD | 6513928749 | 20.00 | రూ. 20,72,375.00/- |
| 2. | IND GECL | 6887041499 | 2.00 | రూ.1,05,669.00/- |
| 3. | IND GECL 1.0 | 7197692948 | 4.00 | రూ. 2,01,102.00/- |
| | | Total | రూ. 26.00 | రూ. 23,79,146.00/- |

మీలో చెల్లించవలసిన బకాయి తేది: 12-11-2023 నాటికి రూ. **23,79,146.00/-** **(అక్షరాల ఇరవైమూడు లక్షల డబ్బైతొమ్మిదివేల నూట నలభైఆరు రూపాయలు మాత్రమే)** మరియు సదరు సొమ్ముపై తేది: 13-11-2023 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేది: 13-11-2023** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది: 12-11-2023** నాటికి రూ. **23,79,146.00/- (అక్షరాల ఇరవైమూడు లక్షల డబ్బైతొమ్మిదివేల నూట నలభైఆరు రూపాయలు మాత్రమే)** చెల్లించవలెనని ఈ నోటీసు తేది.13.11.2023న రిజిష్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినను అది మాకు తేది. 16/11/2023న తిరిగి వచ్చినది. తేది: 13.11.2023 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేది: 13-11-2023** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది: 12-11-2023** నాటికి రూ. **23,79,146.00/- (అక్షరాల ఇరవైమూడు లక్షల డబ్బైతొమ్మిదివేల నూట నలభైఆరు రూపాయలు మాత్రమే)** బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్ఫోర్స్మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**ఐటమ్ నెం.1:** జాయింట్ రిజిస్టర్, రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, తణుకు మండలంలో పశ్చిమగోదావరి జిల్లా, కె.నవరం గ్రామం, ది టీచర్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారి ప్లాట్ నెంబర్ 45 ఆర్.ఎస్.నెం. 13/10లో ఉన్నటువంటి మొత్తం భూమి 288 చ॥గ॥లకు సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.46, **పశ్చిమం:** ప్లాట్ నెం.44, **దక్షిణం:** ప్లాట్ నెం.56, **ఉత్తరం:** 18 అ॥ల సొసైటీ రోడ్డు. ఈ ఆస్తి శ్రీమతి కె. వీరవెంకట సుబ్బలక్ష్మి గార్కి చెందినది.

**ఐటమ్ నెం.2:** విశాఖపట్నం, పెందుర్తి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో జీవీఎంసీలో చేరినటువంటి పెందుర్తి గ్రామం, సాధుమఠం, లోయల స్కూల్ దగ్గర వుడా అప్రూవల్ కలిగిన ఎల్పీ నెం. 17/2006 లోని ప్లాట్ నెంబర్ 45, ఆర్.ఎస్.నెం. 77/1బి, 2బి & 3బిలో కలిగిన మొత్తం భూమి 206 చ॥గ॥లకు సరిహద్దులు: **తూర్పు:** లేఅవుట్ కాంపౌండ్‌వాల్, **పశ్చిమం:** ప్లాట్ నెం.46, **దక్షిణం:** ప్లాట్ నెం.44, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పుగల రోడ్డు. ఈ ఆస్తి శ్రీ కన్నుమిల్లి రామినాయుడు గార్కి చెందినది.

తేది. 06-12-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్


## రైతుకు ఎకరాకు 50వేలు పరిహారామివ్వాలి



భీమవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాన్ తుఫానుతో సర్వంకోల్పోయిన రైతన్నకు ఎకరాకు 50,000 రూపాయలు నష్టపరిహారం సత్వరమే చెల్లించి ఆదుకోవాలని, రంగు, తేమతోసంబందంలేకుండాఎలా ఉన్న ధాన్యాన్ని అలాగే కొనుగోలు చేసి కనీస మద్దతు ధర 1650రూపాయలు ఇవ్వాలని అధికారులు తక్షణమే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్యమరేషన్ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుఫాన్ నేపథ్యంలో నేలకొరిగిన పంటపొలాలను, తడిసి మద్దయిన ధాన్యం రాశులను సిపిఐ ప్రతినిధి బృందం సభ్యులు బుధవారం కొవ్వాడ -అన్నవరంలో పర్యటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ రైతన్నకు శరాఘాతంలా తగిలిందని చేతికందిన పంట మొత్తం తుడిచి పెట్టుకు పోయిందని, దేశానికి అన్నం పెట్టే రైతు కుదేలయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టంపై ప్రభుత్వ ప్రకటనలకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న దానికి పొంతనలేదని అధికారులు నష్టపోయిన రైతాంగం వద్దకు ఇప్పటి వరకు రాకపోవడం దారుణమని తక్షణమే ఎన్యమరేషన్ చేపట్టి నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోనాల డిమాండ్ చేశారు.

# గుండుగొలనులో రైస్ మిల్లను తనిఖీ చేసిన జెసి లావణ్యవేణి



ప్రభాతవార్త-ఏలూరు : మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి స్పష్టం చేశారు. బుధవారం దెందులూరు మండలం గుండుగొలనులోని సువర్ణ రైస్ మిల్లును జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి సందర్శించారు. అనంతరం రహదారి ప్రక్కన భద్రపరచిన ధాన్యం రాసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలస్థాయి దెబ్బతిన్న తీరుపై ఎన్యుమరేషన్ చేసి పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. పొలాల నుంచి నీళ్లు బయటకు వెళ్లే మార్గాలను చేయడంలో రైతులకు ఉపాధిహామీ వేతనదారులు సహకరిస్తున్నారన్నారు. జిల్లాలో ఖరీఫ్ దాన్యానికి సంబంధించి ఇంతవరకు 1,05,948 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఆఫ్ లైన్ లో 28 వేల 324 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు. సువర్ణ రైస్ మిల్లును సందర్శించిన జాయింట్ కలెక్టర్ మిల్లు నిర్వహణతీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత యజమాని అందుబాటులో లేకపోవడంతో మిల్లుకు సంబందించిన వివరాలతో గురువారం కలెక్టరేట్ కు రావాలని ఆదేశించారు. రహదారి ప్రక్కన భద్రపరచిన ధాన్యపు రాసుల్లో పైబాగం పొడిగా ఉన్నందున ఆధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. అదే విధంగా ఏమైనా తడిచిన, తేమ ఎక్కువవున్న ధాన్యన్ని కైకలూరు పరిధిలో ఉన్న డ్రయ్యర్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీరి వెంట పౌర సరఫరాల జిల్లా మేనేజరు మంజు భార్గవి, దెందులూరు తహశీల్దారు నాంచారయ్య తదితరులు ఉన్నారు.

# జిల్లాలో సాధారణ పరిస్థితులు నెలకొనాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త : తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపై రూపొందించిన కార్యాచరణను రానున్న మూడు రోజులు పగడ్బందీగా అమలుచేసి సాధారణ పరిస్థితిలు ఏర్పడేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి సంబంధిత అధికారులనుఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై రానున్న మూడు రోజులు కార్యాచరణ అమలకు చేపట్టవలసిన చర్యలపై ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 13,677 హెక్టార్ల విస్తీర్ణంలోని పంటలపై తుఫాను ప్రభావం పడిందన్నారు. దీనిలో 13,311 హెక్టార్లలోని వరి పంటపై ప్రభావం ఉందన్నారు. ఉద్యానవన పంటల నష్టం పై సమగ్రంగా పరిశీలించి నివేదికను అందజేయాలని ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఎర్రకాలువ, యనమదుర్రు డ్రైన్ లకు ఎగువ నుండి వస్తున్న నీటిని ఎప్పటికప్పుడు గమనించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పంట పొలాల్లో నీరు చేరిన వివరాలను మండలాల వారీగా సేకరించి, నీటిని తొలగించేందుకు చర్యలను ముమ్మరం చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖకు చెందిన ప్రతి ఉద్యోగి, అధికారి



క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలను నేడు కూడా ప్రభుత్వ ఆసుపత్రి నందే ఉండేలా చూడాలన్నారు. వైద్య శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అలాగే డెంగ్యూ, మలేరియా పరీక్షలతో పాటు, ఫీవర్ సర్వేను కూడా చేయించాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయితీల్లో, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని, అవసరమైన చోట తాగునీటి వనరులను శుభ్రం చేయించాలని జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన వాటిని వెంటనే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారి ఆదేశించారు. పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని జిల్లా పశువైద్యాధికారిని శాఖ అధికారిని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఉండి ఇంటికి వెళ్తున్న సందర్భాల్లో ప్రతి కుటుంబానికి రూ.2,500/- లు చొప్పున జమ చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కందిపప్పు ఒక కేజీ, పామాయిల్ ఒక లీటరు, ఉల్లిపాయలు ఒక కేజీ, బంగాళదుంపలు ఒక కేజీ వస్తువులను సిద్ధం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలకు వచ్చిన వారి నుండి మాకు నగదు జమ కాలేదు, నిత్యవసర వస్తువులు అందలేదు అనే మాట ఎక్కడ వినిపించకూడదని పకడ్బందీగా పంపిణీని పూర్తి చేయాలని రెవిన్యూ, సివిల్ సప్లై స్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి.శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె. సంగీత్ మాదుర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, ఉమ్మడి జిల్లాల మార్కెటింగ్ అధికారి కె. సునీల్ కుమార్, జిల్లా జల వనరుల అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, డ్రైన్స్ ఇ. ఇ దక్షిణామూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఏ. దుర్గేష్, కలెక్టరేట్ ఏవో వై కె వి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుని నట్టేట ముంచిన మిచౌంగ్ తుఫాను



వేలేరుపాడు, డిసెంబర్ 6 ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో తుఫాను కారణంగా రైతాంగానికి తీరని నష్టం వాటిల్లింది. అధిక వర్షపాతం కారణంగా వేలేరుపాడు మండలంలో 218.00మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. తెలంగాణ లో వున్న పెద్దవాగు ప్రాజెక్ట్ లో అర్థరాత్రి 2గంటల సమయానికి గేటు ఎత్తి నీటిని కిందకు వదిలారు దిని ప్రభావంతో పెద్దవాగు పొంగి పోర్లింది . వాగు సమీపంలో వున్న పంటలు చేతికి రాకుండా పోయాయి. వరి, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రేపాకగోమ్ము వంతెన సమీపంలో మిరప తోట వేసిన రైతు మంచర్ల భాస్కర్ రావు తోట మొత్తం నీట మునిగింది. చాలా రోజుల నుండి అరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట నేలపాలు అయిందని రైతు కన్నీరు మున్నీరు అయ్యారు. అధిక వర్షాభావం వల్ల కొంతమంది రైతుల మిరప మొక్కలు నేలమట్టం అయ్యాయి. తుఫాను ప్రభావం వల్ల మేము నష్టపోయామని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోకపోతే చావే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మరియు వ్యవసాయ పాలిటెక్నిక్ వారి అధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సభ పరిశోధనా స్థానం ఎ.డి.ఆర్, ప్రిన్సిపాల్ డా.ఎం. భరతలక్ష్మి అధ్యక్షత బుధవారం ఘనంగా జరిగింది. మొదటగా భారత రత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర మరియు వారు జీవితంలో సాధించిన విజయాలు వంటి అనేక విషయాలపై ప్రసంగించారు. తదుపరి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలూ, ఇతర సిబ్బందీ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలపై ప్రసంగించి, నివాళులర్పించారు. ముఖ్య అతిథి డా. ఎం. భరతలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విధ్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అనంతరం వ్యాస రచన పోటీలో విజేతలైన విధ్యార్థినీ విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలూ, ఇతర సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలురైతులకు నష్టపరిహారం చెల్లించాలి



పెనుమంట్ర- ప్రభాతవార్త : కౌలురైతులకు నష్టపరిహారం చెల్లించాలని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ అన్నారు. బుధవారం పెనుగొండ గ్రామంలో పలుచోట్ల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలురైతులకు నష్టపరిహారం చెల్లించాలని పంట కోయకుండా మునిగిన వరి ధాన్యం పై మొక్కలు రావటంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు వలన మునిగిన వరిచేలు కోతకు వచ్చిన దశలో మొలకెత్తడం ఎకరానికి రూ.15000/- వరకు నష్టం వస్తుందని రైతులు ధర్నాల వెంకట సూర్యనారాయణ పెచ్చెట్టి సత్యనారాయణలు తెలిపారన్నారు. కౌలు రైతులు 1318 రకం దిగుబడి బాగుంటుందని వేశారన్నారు. పంట నోటి కాడికి వచ్చేసరికి తుఫాను దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నీట మునిగిన పంటలు పరిశీలించి కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నక్కల మురుగు కాలువ వెంబడి ఉన్న పంట పొలాలు నుండి వర్షం నీరు గట్టు పై నుండి పొర్లి ప్రవహిస్తున్నదని అన్నారు. నక్కల కాల్వ వైర్ ద్వారా వస్తున్న నీరు మురుగు కాలువలో కలవడం వలన వర్షం నీరు బయటకు వెళ్లడం లేదని ఆనీటిలో వందలాది ఎకరాల పంట నానుతున్నందున తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున తక్షణం అధికారులు నక్కల కాలువ వైర్ లాకులు మూసివేయాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి.

## ఎండిఓ జ్యోతిర్మయి



గణపవరం ప్రభాతవార్త డిసెంబర్ 6: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గద్దల జ్యోతిర్మయి అన్నారు. బుధవారం అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా ఎంపీపీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి పల్లి వెంకట సత్యనారాయణ, కొమ్మర గ్రామ సర్పంచ్ కూరెళ్ళ వెంకటరత్నం, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సిబ్బంది ,సర్పంచ్ లు పాల్గొన్నారు.

# పంట నష్టం పై పూర్తి వివరాలు సమర్పించండి

## - నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర



చాట్రాయి, డిసెంబర్ 6, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో వివిధ గ్రామాల్లో జరిగిన పంట నష్టాలను పరిశీలించి పూర్తి నివేదిక అందజేయాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర అధికారులను ఆదేశించారు. చాట్రాయి మండలంలోని నరసింహారావు పాలెం, చిన్నంపేట తదితర గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులతో మాట్లాడుతూ తుఫాన్ వల్ల ఏ గ్రామంలో ఏ పంట నష్టపోయింది ఎంత నష్టపోయింది పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందజేయాలని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందిని అప్రమత్తం చేయాలని వారి సహాయంతో వంట నష్టాలను అంచనా వేయాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించబోమని దీనిపై జిల్లా కలెక్టర్ పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. చాట్రాయి మండలంలో మిర్చి, మొక్కజొన్న, వరి, పత్తి ఇతర పంటలు ఏ స్థాయిలో నష్టపోయినాయి అనేది స్పష్టమైన నివేదిక కావాలని చెప్పారు. ప్రతి గ్రామానికి వెళ్లి రైతులను అడిగి పంట నష్టాన్ని అంచనాలు వేయాలని అన్ని గ్రామాలు తిరగాల్సిన బాధ్యత అధికారులకు ఉందని చెప్పారు. తమ్మిలేరు వరద ప్రవాహాన్ని కూడా పరిశీలించిన సబ్ కలెక్టర్ తమ్మిలేరు ప్రాజెక్టు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తమ్మిలేరుకు నీటిమట్టం ఏ విధంగా వస్తుందో ఎప్పటికప్పుడు తెలియజేయాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ రాత్రికి తమ్మిలేరుకు నీటిమట్టం మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విశ్వనాథరావు, వ్యవసాయ అధికారి శివశంకర్, ఉద్యానవన శాఖ అధికారిని హేమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తమ్మిలేరుకు వస్తున్న వరద ప్రవాహం

## - ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రతాప్



చాట్రాయి, డిసెంబర్ 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు భారీగా కురవడంతో బేతిపల్లి చెరువు అలుగు నుండి భారీగా వరద వస్తుండడంతో తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు వరద తాకిడి మొదలైంది.సోమ, మంగళవారాలలో కురిసిన భారీ వర్షాలకు చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామం వద్ద కాజ్ వే ను మించి పైన వరద ప్రవాహం వస్తోంది. బుధవారం ఉదయం నుండి భారీగా వరదరావడంతో తమ్మిలేరు అధికారులు అప్రమత్తమయ్యారు. తమ్మిలేరుకు ఇన్ఫ్లో 800 క్యూసెక్కుల వరకు ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. అయితే తమ్మిలేరుకు ఇటువంటి ముప్పు లేదని నీటి సామర్థ్యం ఇంకా ఉందని వరద ప్రవాహం పెరిగితే చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లుఅధికారులు వెల్లడిస్తున్నారు. చిన్నంపేట వద్ద వస్తున్న వరదను నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, తహసిల్దార్ విశ్వనాథరావు, ఎస్సై స్వామి తదితరులు బుధవారం పరిశీలన చేశారు. వరద ప్రవాహం ఎప్పటికప్పుడు పరిశీలించి ఎటువంటి ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం చిన్నంపేట శివాపురం గ్రామాల మధ్య రాకపోకలు కూడా నిలిపివేయాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిఘా పెట్టాలని చెప్పారు. తమ్మిలేరుకు వరద ప్రవాహం రావడం మంచిదే అని తమ్మిలేరు వద్ద కూడా అధికారులు పూర్తి నిఘాతో ఉండాలని తమ్మిలేరుకు ఎటువంటి ముప్పు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైతే దిగువకు నీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తమ్మిలేరు ప్రాజెక్టు అధికారులు అప్రమత్తంగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు ఫోన్లో తెలుసుకోవాలని తహసిల్దార్ విశ్వనాథరావుకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్సా చెన్నారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


# తుఫాన్ బాధితులకు భోజనాలు వస్త్రాలు పంపిణీ




భీమవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త : అన్నర్తులను ఆదుకోవడం మానవ ధర్మమని, మూడు రోజులుగా అతలకుతలం చేసిన తుఫాన్ వల్ల అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడ్డారని తహశీల్దార్ వై రవికుమార్ అన్నారు. దుర్గపురంలోని ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో శ్రీవిజ్ఞానవేదిక, రోటరీ క్లబ్ అధ్వర్యంలో తుఫాన్ బాధితులకు భోజనాలు వస్త్రాలు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో కలెక్టర్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి సహకారంతో రోటరి క్లబ్ అధ్వర్యంలో భోజన సదుపాయాలను ఏర్పాటు చేశామని రోటరీ క్లబ్ సీనియర్ నాయకులు బోండా సుబ్బారావు అన్నారు. రంగసాయి మాట్లాడుతూ నష్టాలను తీర్చలేమని, జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది నష్టపోయారని, అనర్థాలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. మరిన్ని రోజులు భోజనాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండు కిషోర్, ఉపాధ్యక్షులు షేక్ బాబాజీ సాహెబ్, సభ్యులు ప్రసాద్, ఎస్ జయవర్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొని సంపూర్ణంగా అందించారు. అనంతరం 130 మందికి భోజనాలు, వస్త్రాలు పంపిణీ చేశారు.

# జలమయమైన రోడ్లు



టి.నర్సాపురం, డిసెంబర్-06, ప్రభాతవార్త: తుఫాను వల్ల మండలంలోని పలు గ్రామాలలో వరి వేరుశనగ పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని గురవుతున్నారు. అదేవిధంగా రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. టి. నర్సాపురంలో ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా వరదరావడంతో రాకపోకలు నిన్నటి ఉదయం నుంచి నిలిచిపోయాయి

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీమంత్రి శ్రీరంగనాథరాజు..



పోడూరు, డిసెంబర్ 06, ప్రభాత వార్త : జగన్నాధపురం గ్రామ వైయస్సార్సీపీ నాయకులు దిద్దే శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలో మాజీమంత్రి,జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతుల వివరాలను పై అధికారులకు తెలియజేస్తాం ఏవో ప్రసాద్



గణపవరంప్రభాతవార్త డిసెంబర్ 6 : గణపవరం మండలంలో తుఫాన్ కారణంగా భారీ వర్షాలకు వరి పొలాలు ముంపుకు గురైన ధాన్యం తడిసి ముద్దయిన రైతుల వివరాలను ఉన్నత అధికారులకు పంపుతామని గణపవరం మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని మొయ్యేరు, ముప్పర్తిపాడు, శీతాళంకొండేపాడు, అర్ధవరం, అగ్రహార గోపవరం గ్రామాలను సందర్శించడం జరిగింది. ఆ గ్రామంలో తుఫాను కారణంగా రైతులు వరిచేలు పడిపోవడం, మునిగిపోవడన్ని పరిశీలించారు. 1000 ఎకరలు వరకు చేను పడిపోయిందని అలాగే 399 ఏకరాలు మునుగినట్లు ప్రధానం గా అంచన వేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గణపవరం తాసిల్దార్ పమ్మి లక్ష్మి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు, రెవిన్యూ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలి, సిఐటియు



పెనుమంట్ర-ప్రభాతవార్త : అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతగా మిగిలిందని, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నారు. అంగన్వాడీల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెనుగొండ గ్రామపంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ప్రాజెక్ట్ లీడర్ కే తులసి మాట్లాడుతూ 2023 డిసెంబర్ 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం అంగన్వాడీ సెంటర్లను మూసివేసి నిరవధిక సమ్మె చేయాలని మూడు సంఘాల రాష్ట్ర కమిటీలు నిర్ణయం మేరకు సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనీస వేతనం రూ.26000/- ఇవ్వాలని, తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని అన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని అన్నారు. ఈ రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5.00 లక్షలు ఇవ్వాలని అన్నారు. వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని అన్నారు. ప్రీ-స్కూల్స్ బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీలు సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు నాగిశెట్టి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళులు...



ఉండి. డిసెంబర్6. ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వివిధ రాజకీయ పక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు, పూలమాలలు వేసి బుధవారం ఘన నివాళులు అర్పించారు. మండల పరిధిలోని పాముల పర్రు, ఎన్ఆర్పి అగ్రహారం ,పాందువ, ఉండి, కోలమూరు, ఆరేడు , చిలుకూరు మహాదేవపట్నం వాంద్రం చిన్నపుల్లేరు చెరుకువాడ కలిసిపూడి గ్రామాలలో అంబేద్కర్ 67 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఒక కులానికి ఒక మతానికి చెందిన వాడు కాదని పేర్కొన్నారు. అంబేద్కర్ అందరివాడు అని గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అంబేద్కర్ రాజ్యాంగ నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి రైతును ఆదుకుంటాం

## రైతుకు భరోసాగా నిలుస్తాం ప్రసాదరాజు





నరసాపురం రూరల్ ప్రభాతవార్త : నష్టం జరిగిన ఏ ఒక్క ఎకరాన్ని వదలబోమని ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం పరిశీలించారు. మండలంలోని సీతారాంపురం, కోప్పరు, మల్లవరం, మల్లవరం లంక, లిఖితపూడి, గ్రామాలను పర్యటించి రైతులను పరామర్శించారు .క్షేత్రస్థాయిలోకి వెళ్లి నష్టం జరిగిన వరి పొలాలను, కళ్ళల్లో తడిసిన రాసులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతు జరిగిన తుఫాను తీర ప్రాంతము నరసాపురం మొగల్తూరు మరియు గ్రామాలలో ప్రజలు చాలా నష్టాన్ని ఎదుర్కోవటం జరిగిందన్నారు .అదృష్టం ఏమిటంటే మన ప్రాంతానికి రాకుండా నెల్లూరు బాపట్ల మధ్య తీరాన్ని దాటిందని అయినప్పటికీ ఈ తుఫాను దాటికి కురిసిన భారీ వర్షాలు వల్ల తీర ప్రాంతం నరసాపురం మొగల్తూరు మండలాల్లో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని ఆయన అన్నారు ప్రజలు ఎంతో భయోందోళనకు గురికావడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అధికారు లందరూ అప్రమత్తమయి ఎక్కడ కక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలను ముందస్తు చర్యలుగా లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయించి రిలీఫ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని ఆయన అన్నారు. ఏర్పాటు చేసిన రిలీఫ్ కేంద్రాల్లో భోజన సదుపాయాలు కల్పించమని ఆయన అన్నారు. తుఫాను సమయానికి మన ప్రాంతంలో వరి పంట కోతలు రావడం జరిగిందని చేతికి వచ్చిన పంటను నష్టపోయామని ఆయన అన్నారు .నియోజకవర్గంలో 2,500 వందల వ్యవసాయ భూమి పంటకు వచ్చింది అన్నారు. కొంతమేర రైతులు వడ్డీ ఎక్కినప్పటికీ ఎక్కువ శాతం నష్టం జరిగిందని ఆయన అన్నారు. ఈరోజు రేపట్లో అధికారులు నష్టాన్ని అంచనాలు వేయటం జరుగుతుందని ఆయన అన్నారు. వరి తోపాటు కూరగాయలు తోటలు కూడా నష్టాన్ని అంచనాలు వేస్తారని ఆయన అన్నారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందవలసిన పనిలేదని నష్టం జరిగిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన అన్నారు. దుష్ప్రచారాలను నమ్మవద్దని ఏ ఒక్క ఎకరాన్ని కూడా వదలకుండా జరిగిన నష్టాన్ని రైతులకు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు అన్నారు. తడిసిన మొక్క వచ్చిన ధాన్యాన్ని ఈరోజు సిద్ధంగా ఉంటే ఈ రోజే మిల్లులకు తరలించాలని ఆయన అన్నారు. 25,శాతం తేమ ఉన్న ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనే విధంగా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. మిల్లర్లు ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే తమ దృష్టికి తేవాలని రాష్ట్రప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి టోర్నడో వల్ల జరిగిన నష్ట పరిహారం కూడా వచ్చేలా చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం సరిపల్లి లిఖితపూడి మల్లవరం మల్లవరం లంక గ్రామాల్లో రాకాసి సుడిగాలి వచ్చి నష్టపోయిన బాధితులను ఆయన బుధవారం పరామర్శించారు. నష్టాలను పరిశీలించారు. నష్టం జరిగిన ఇల్లు ,కొబ్బరి చెట్లకు, ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు అంచనా వేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ తాసిల్దార్ ఎస్ ఎం పజిల్, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ప్రజా ప్రతినిధులు దొంగ మురళి, మైల బత్తుల శ్రీను , అగ్రికల్చర్ ఏడి అగ్రికల్చర్ ఏడి అనిల్ కుమారి రాజశేఖర్ పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం..



పోడూరు,డిసెంబర్ 06, ప్రభాత వార్త : పోడూరు మండల కమిటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సీపీఎం పార్టీ పోడూరు పెనుమదం గుమ్ములూరు పండితవిల్లూరు, జగన్నాధపురం పలుగ్రామాలో బుధవారం పర్యటించి రైతులను కలసి మాట్లాడి ఎకరానికి 10 వేలువరకు నష్టం ఉంటుందని చెప్పారు.. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ ఆరుగలం కష్టపడి పండించి తుఫాన్ తో అకాల వర్షాలవల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 15వేలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి బొంతు శ్రీను, గెద్దాడ దావలెనేత్రుడు, అధికారి గంగాజలం, రాపాక వెంకటేశ్వర్లు,కాటూరి యాకోబు, బొక్కా సింహాచలం, గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి మొక్కజొన్న పంటలకు అపార నష్టం



చాట్రాయి, డిసెంబర్ 6, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో గత రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు మిర్చి మొక్కజొన్న పంటలకు అపార నష్టం జరిగింది. మిర్చి పంట చేతికి రాగా నేలకొరకడంతో రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చక్రం మండలం నరసింహారావు పాలెం గ్రామంలో దెబ్బతిన్న మిర్చి పంటలను నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు బుధవారం పరిశీలన చేశారు. మిర్చి పంట చేతికి వచ్చి పూర్తిగా దెబ్బతిందని వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయామని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. వరి పంట నష్టపోయి ఇప్పటికే నష్టాల బాటలో పయనిస్తున్నామని మిర్చి పంట కూడా పోవటంతో అప్పుల పాలు అయ్యామంటూ వేడుకున్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరారు. మొక్కజొన్న పంటను కూడా పరిశీలించాలని రైతులకు న్యాయం చేయాలని తుఫాన్ కారణంగా రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ నష్టాన్ని పూర్తిస్థాయిలో అధికారులు అంచనాలు వేస్తారని నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. చాట్రాయి మండల లో ఏ గ్రామంలో ఏ పంట దెబ్బతినిందనే విషయాన్ని అధికారులు స్పష్టంగా నివేదిక అందజేయాలని వ్యవసాయ అధికారి శివశంకర్, ఉద్యానవన శాఖ అధికారిని హేమనుఆదేశించారు. రెండు రోజుల్లో పూర్తి నివేదిక అందజేస్తే ప్రభుత్వానికి అందజేస్తానని నష్టపరిహారం వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆరుగొలనుపేట, జనార్ధన వరం, మర్లపాలెం గ్రామాల్లో కూడా మొక్కజొన్న పంట నేలకొరిగింది. మర్ల పాలెంలో వరి పంట కూడా నేలకొరిగింది. పంటను రక్షించేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో పూర్తిస్థాయి నివేదిక తీసుకోవాలని ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశ రెడ్డి రాఘవరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరినీ ప్రభుత్వమే ఆదుకుంటుంది

నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు నూజివీడు,ముసునూరు, ఆగిరిపల్లి డిసెంబరు 06ప్రభాతవార్త: మిచాంగ్ తుఫాను కారణంగా కోట్లాది రూపాయలు విలువైన పంటలు దెబ్బతిన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తారని నూజివీడు ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని ఆగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు, నూజివీడు మండలాల్లో దెబ్బతిన్న పంట క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, రెవిన్యూ, సంబంధిత శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టపోయిన రైతులు బాధపడవద్దు అని ప్రతి రైతుకి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందజేయపడుతుందన్నారు. నియోజకవర్గంలో మొక్కజొన్న, పత్తి, మినుము, పొగాకు, మిర్చి, వరి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని తాము పరిశీలించడం జరిగిందన్నారు. సంబంధిత శాఖల అధికారులను స్థాయిలో స్థాయిలో ఏ మేరకు నష్టం జరిగిందో అంచనా వేయాలని ఆదేశించారు. త్వరలోనే నష్టపోయిన రైతులందరికీ పట్టనష్ట పరిహారం





అప్రమత్తంగా ఉండాలని, ఎగువ ప్రాంతాలలో నుంచి వరద నీరు ప్రవహిస్తున్నందున చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీస్ ,రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని వారిని ఆదేశించారు. ముసునూరు మండలం బలివే గ్రామం వద్ద విజయరాయి వెళ్లే గ్రావెల్ రహదారి కొట్టుకుపోవడంతో పోలీసులు, సచివాలయ సిబ్బంది అటువైపు ప్రజలు వెళ్లకుండా నిషేధించారు. పంట నష్టపోయిన రైతులు తమ పంట తడిసిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే రైతులకు వివరించారు. తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వారికి తెలియజేశారు. ఇతర పంటల రైతులు కూడా ఆందోళన చెందవద్దని ప్రభుత్వమే రైతులకు నేరుగా ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసి లు , రైతులు పాల్గొన్నారు పాల్గొన్నారు .

# జిల్లాలో తుఫాన్ నష్టం 188కోట్లు - 23,661హెక్టార్లలో పంటనష్టం

## - జిల్లాకలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త: తుఫాన్ కారణంగా జిల్లాలో సుమారు 23,661 హెక్టార్లలో పంట నష్టం కాగా, వివిధ మౌలిక వసతులు దెబ్బతినడం కారణంగా సుమారు రూ.188 కోట్లు నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ఏర్పడిన పరిస్థితులను చక్కదిద్దేందుకు అన్ని శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలోని 19 మండలాల్లోని 113 గ్రామాలు తుఫాను కారణంగా ఏర్పడిన తీవ్ర వర్షాలు, ఈదురు గాలులు తాకిడికి గురయ్యాయని తెలిపారు. 19 గ్రామాలలో, నాలుగు మున్సిపాలిటీ లోని కొన్ని ప్రాంతాల్లో నీరు చేరిందని, దీని కారణంగా 4,090 మంది ప్రజలు ప్రభావిత య్యారని తెలిపారు. మూడు పక్కా గృహాలు, 11 కచ్చా గృహాలు మొత్తం 26 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అలాగే 12 కచ్చా గృహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. 79 గృహాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని వాటిలో 46 గుడిసెలు, 16 గృహాల్లోనికి నీరు చేరడం, 17 గృహాల్లో నీరు చేరి 24 గంటలకు మించి నిల్వ ఉండడం జరిగిందన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న గృహాలకు సుమారు 14 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. పదిమందికి స్వల్ప గాయాలు అయ్యాయని అని తెలిపారు. 32 పశువుల పాకలు దెబ్బతినగా సుమారు రూ.3.2 లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. 6,354 ఆహార పొట్లాలను, 15,336 వాటర్ ప్యాకెట్లను అందజేయడం జరిగిందన్నారు. 31 మెడికల్ క్యాంపులను నిర్వహించి సేవలను అందించడం జరిగిందన్నారు. 423.53 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారులు ఉపరితలం దెబ్బతిన్నాయని, 20 చెట్లు కూలిపోయాయని, మూడు ఆర్ అండ్ బి రహదారులపై నీరు చేరిందని, రెండు చోట్ల ట్రాఫిక్ అంతరాయం కలిగిందని తెలిపారు. రోడ్లు తాత్కాలిక మరమ్మతులకు సుమారు 11 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది అని, శాశ్వత నిర్మాణాలకు సుమారు రూ.165 కోట్లు ఖర్చు కాగలదని అన్నారు. పంచాయతీరాజ్ సంబంధించి 9.7 కిలోమీటర్ల నిడివి గల ఆరు రోడ్లు దెబ్బతినగా తాత్కాలిక మరమ్మతులకు సుమారు 42 లక్షలు, శాశ్వత నిర్మాణాలకు రూ.130 లక్షలు ఖర్చు కాగలదన్నారు. మూడు అర్బన్ ప్రాంతాల్లోని 17.7 కిలోమీటర్ల మేర రహదారులు, 5.4 కిలోమీటర్ల మేర ఓపెన్ డ్రైన్స్, అండర్ గ్రౌండ్ డ్రైన్స్, 702 వీధి దీపాలు దెబ్బతిన్నాయని తెలిపారు. 16 ప్రదేశాల్లో పారిశుధ్య నిర్వాహణలు దెబ్బతినగా, వాటిని పునరుద్ధరించడానికి సుమారు రూ.53 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. అలాగే మున్సిపల్ రహదారులు, వీధి దీపాలు ఏర్పాటు, తదితరాలు దెబ్బతినడం కారణంగా రూ.8 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. 33 కెవి ఫీడర్ లైన్స్ మూడు, 11 కె.వి ఫీడర్ లైన్స్ 15, 33/11 కెవి సబ్ స్టేషన్ రెండు, 11 కె.వి పోల్స్ 22 దెబ్బతినగా మొత్తం నష్టం సుమారు రూ.13 లక్షలు గా ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

నిడదవోలు డిసెంబర్ 6 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు, రోగులకు రొట్టెలు,పౌష్టికాహారం, పంపిణీ చేసిన అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు. గుంటుపల్లి శివకుమార్,శ్రీమతి సవిత్ర గార్ల ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, కార్య దాంజాలు, గాజుల రంగారావు కొత్తపల్లి నాగేశ్వరరావు, గోన్నా బత్తుల రామారావు, గధిగ సాయి శ్రీనివాస్, జయవరపు ఆది దుర్గా కోటేశ్వర రావు, పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు. 10వ తేదీన రోటరీ గవర్నర్ అధికార పర్యటన రోటరీ క్లబ్ నిడదవోలు నందు 10వ తేదీన రోటరీ గవర్నర్ రాఘరాని వెంకట సుబ్బారావు అధికార పర్యటన నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి అంజనేయులు కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారిని సన్మానించి సత్కరిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు ఆహ్వానితులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



# భారతరత్న అంబేద్కర్ కు ఘన నివాళి



ముదినేపల్లి డిసెంబర్ 6( ప్రభాతవార్త). మండలం శ్రీహరిపురంలో వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.అర్ అంబేద్కర్, 67 వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి తిరువీధుల శారద .( హై కోర్టు అడ్వకేట్) ఈ సందర్భంగా వృద్ధులకు పెద్దలకు పండ్లు ఇచ్చారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ గారు ఎనలేని కృషి చేసారని కొనియాడారు, అదేవిధంగా మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆ మహనీయుని అడుగు జాడల్లో పయనిస్తూ మన ప్రభుత్వాని నడుపుతూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రి గా నిలిచారని కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని. మరియు రాబోయే రోజుల్లో కూడా కృషి చేస్తూనే వుంటారు అని శ్రీమతి తిరువీధుల శారద కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తేమ ఉన్నా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## - మిల్లర్లకు మంత్రి కారుమూరి విజ్ఞప్తి

పాలకొల్లు:ప్రభాతవార్త :రైతులకు లాభసాటి వ్యవసాయాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగ దారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరావు అన్నారు. బుధవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, శివదేవుని చిక్కాల, వెలివెల ,తిల్లపూడి గ్రామాల నీటమునిగిన వరి పొలాలను, ధాన్యం రాశులను, సుడిగాలులు వలన నష్టం వాటిల్లన కొబ్బరి, బీకు తదితర చెట్లను పరిశీలించి రైతులతో మాట్లాడి రైతులకు మంత్రి బరోశానిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు. 22 శాతం తేమ శాతం ఉన్నను ధాన్యాన్ని రైతుల నుంచి మిల్లర్లు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని, ఏ రైతు అయినా ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. తుఫాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు సమాయత్తం చేసి సహాయక చర్యలు తీసుకోవడంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో పలు సడలింపులు జారీ చేసిందని ఆర్ బి కె లైన్ కొనుగోలు, జిపిఎస్ లేక పోయినా తమ స్వంత వాహనాల వినియోగించు కోవచ్చునని ఆయన తెలిపారు. తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పల్లపు ప్రాంతాలు, పంట పొలాల్లోకి చేరిన నీరును తక్షణమే బయటకు వెళ్లేలా ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇప్పటికే చాలా వరకు వరి కోతలు పూర్తి చేసి రైతులు ఆర్ బికెలు ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయించడం, అక్కడ నుంచి ధాన్యాన్ని మిల్లులకు తరలించడం పూర్తయిందన్నారు. దీనివలన కొంతమంది వరి రైతులు తుఫాను బారిన పడకుండా ధాన్యం అమ్ముకుని సురక్షితంగా బయటపడ్డారన్నారు. వర్షం నీరు పూర్తిగా లాగిన అనంతరం అధికారులు నష్టాలను అంచనా వేస్తారని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటామని ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. కొన్ని ప్రాంతాల్లో కోసిన ధాన్యం రాశులు పోసి బరకాలు కప్పి ఉంచడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని సైతం తేమ శాతంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ మేరకు రైతు భరోసా కేంద్రాలకు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని మంత్రి తెలియజేశారు.



# మురుగు డ్రైన్లను పట్టించుకోకపోవడం వల్లే ముంపు - ఎమ్మెల్యే నిమ్మల

## - బాధితులకు భోజనాలు ఏర్పాటు

## - ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నిమ్మల పర్యటన.

పాలకొల్లు ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సరాలలో మురుగు డ్రైన్లను పట్టించుకోకపోవడం వల్లనే పాలకొల్లు పట్టణంలో పలు ప్రాంతాలు వర్షపు నీటికి ముంపు గురయ్యాయని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన బుధవారం పాలకొల్లు పట్టణంలో వర్షానికి ముంపు గురైన ప్రాంతాల్లో పర్యటించారు. పలు నివాస కాలనీలు చెరువులుగా మారడం, ఇళ్లల్లోకి నీరు చేరడం వంటి పరిస్థితులను చూశారు. ముంపు ప్రాంత వాసులు తమ అవస్థలను ఎమ్మెల్యే రామానాయుడు వద్ద మొరపెట్టుకున్నారు. 27 వ వార్డు ఛాంబర్ కళాశాల వెనుక నివాస కాలనీవాసులు ఇళ్లలో వంట చేసుకునే అవకాశం కూడా లేకపోవడంతో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ పట్టణంలో పురపాలక డ్రైన్లలో మురుగు నీరు లాగే ప్రధాన దమ్మయ్యపర్తి, బెజవాడ కోడు, మొగల్తూరు మురుగు డ్రైన్లలో తట్ట మట్టి తీయకపోవడం వల్లే ఈ దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టం జరగడం సహజమేనైనా కొంతమేర తగ్గించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ 1.80 కోట్లతో తమయపర్తి మురుగు డ్రైన్ పనులను కొంతమేర చేపట్టమన్నారు. పట్నంలో పూర్తిగా ముంపు సమస్య ఎదురు కాకుండా ఉండేలా అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఇరిగేషన్ ద్వారా మరో ఆరు కోట్లు నిధులు మంజూరు చేయించి రూ 1. 40 కోట్ల పని జరిగిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులను నిలిపేయడం వల్లనే ఉపయోగం లేకుండా పోయిందన్నారు. రోడ్ల మీద రోడ్లు వేస్తున్నారే గాని అవసరమైన డ్రైన్ ను పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. రాబోయేది ప్రజా ప్రభుత్వమేనని మీకు కష్టాలు లేకుండా మురుగు డ్రైన్ల ప్రక్షాళన పనులు పూర్తిస్థాయిలో చేపడతామని హామీ ఇచ్చారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రభాతవార్త కొయ్యలగూడెం : మిచాంగ్ తుఫాన్ తో రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులనుద్దేశించి ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్డి మేఘలాదేవి పేర్కొన్నారు. అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న ,పంట ,పచ్చిమిర్చి వర్జీనియా పొగాకు, నాటు పొగాకు వంటి పంటలు తోట లు నీట మునిగాయి అన్నారు. రైతులు పండించుకుంటున్న పంటను మిచాంగ్ తుఫాన్ తో మునిగి పంటలన్నీ పాడైపోయాయని రైతులు ఏమి చేయాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టి వరద బాధిత రైతులను ఆదుకుని వారికి నష్టపరిహారం చెల్లించాలని మేఘలాదేవి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# హోంగార్డులు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి ఆదర్శంగా నిలవాలి:ఎస్పీ ప్రశాంతి ఆకాంక్ష



ప్రభాతవార్త-ఏలూరు : పోలీస్ శాఖలో అంతర్భాగంగా ఉన్న హోంగార్డ్స్ తమకు అప్పగించిన బాధ్యతలను నీతి నిజాయితీలతో, చిత్తశుద్ధితో నిర్వర్తించి అందరికీ మార్గదర్శకంగా నిలిచి పోలీసు శాఖ ప్రతిష్ఠ పెంచడానికి కృషి చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సూచించారు. బుధవారం ఏలూరులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ అధికారుల భవనంలో 61వ హోంగార్డ్స్ అవిర్భావ దినోత్సవానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఏలూరు జిల్లా ఎస్పీకి అర్ఐ పవన్ కుమార్ స్వాగత పలికి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ హోంగార్డ్స్ వ్యవస్థ మొట్టమొదట సేవలో స్వచ్ఛంద సేవా దృక్పథంతో ఏర్పాటు కాబడి సమాజ సేవలో తమ సేవలను ఉచితంగా అందించేవారని కాలక్రమేణా వారికి గౌరవ వేతనం ఇవ్వటం జరిగి ప్రస్తుతం హోంగార్డ్స్ లకు రోజు వేతనంగా రోజుకు 710/- రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. 1963వ సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన మన రాష్ట్రంలో హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ ప్రారంభించారని, నాటి నుండి హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తోందన్నారు. నేడు హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ పోలీసు శాఖకు వెన్నెముక వలె నిలిచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తుందని కొనియాడారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 799 మంది హోంగార్డ్స్ విధులను నిర్వహిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల విభజన తరువాత ఏలూరు జిల్లాలో విలీనమైన కైకలూరు మరియు నూజివీడు సర్కిల్స్ లోని సిబ్బందిని కలుపుకొని ప్రస్తుతము 499 మంది హోంగార్డ్స్ విధులను నిర్వహిస్తున్నారన్నారు. వీరిలో ఏలూరులో 381, జంగారెడ్డిగూడెంలో 59, మరియు కైకలూరు %చ% నూజివీడు సర్కిల్స్ లో 59 మంది విధులు నిర్వహిస్తున్నారని, ట్రాఫిక్ రెగ్యులేషన్, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్, శాంతి భద్రతల పరిరక్షణలో మరియు నేరాలను అరికట్టడంలో హోంగార్డ్స్ పోలీసులకు వెన్నుదన్నుగా నిలిచి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని చెప్పారు. విజిలెన్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైజాగ్ స్టీల్ ప్లాంట్, పైర్ సర్వీసెస్, ఒఎన్జిసి, శెట్టి పేట పవర్ ప్లాంట్, సబ్ జైల్, రోడ్డు ట్రాన్స్ పోర్ట్ మరియు దేవస్థానములు మొదలగు శాఖలకు డిప్యుటేషన్ పై హోంగార్డ్స్ సేవలు అందిస్తు పోలీసు శాఖ గౌరవాన్ని, ప్రతిష్టను ఇనుమడింపజేసి ప్రజల మధ్య కీర్తిని పెంచడం గొప్ప విషయం అన్నారు. హోంగార్డ్స్ సహజ మరియు ప్రమాదవశాత్తు మరణము పొందిన సందర్భములో వారి మట్టి ఖర్చులకుగాను జిల్లా హోంగార్డ్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.10,000/- తక్షణమే ఇవ్వడము జరుగుతుందని అలాగే జిల్లా ఫ్లాగ్ ఫండ్ నుంచి రూ.10,000/- ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా హోంగార్డ్స్ సహజ మరణము పొందితే వారి కుటుంబానికి రూ.5,00,000/- మరియు ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు రూ.10,00,000/ ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా రూపంలో అందిస్తుందన్నారు. ఈ సంవత్సరానికి గాను ఎక్స్ గ్రేషియా రూపంలో ఒక్కొక్కరికి రూ.5,00,000/- చొప్పున మొత్తం 4 గురికి రూ.20,00,000/ లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోండి

ఆరిమిల్లి .అత్తిలి - డిసెంబర్ 6( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని దువ్వ, వారిగేడు, తిరుపతిపురం, బల్లిపాడు, గుమ్మంపాడు,తేలంగి, బొబ్బరాజు పాలెం, కేతావారి పాలెం, ఆరగవరం, పాడలాడ వివిధ గ్రామాలలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురిసినటువంటి భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను,తడిసిన ధాన్యం రాశులను పరిశీలిస్తూ మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ రైతులను పరామర్శించారు. అనంతరం తణుకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను ప్రభావం వల్ల కోతలకు వచ్చిన వరి పంటలన్నీ పెద్ద ఎత్తున దెబ్బతినటం దురదృష్టకరమ ని అన్నారు. తణుకు మండలంలో దాదాపు 5000 ఎకరాలు, అత్తిలి మండలంలో9000 ఎకరాలు, ఇరగవరం మండలంలో 9000 ఎకరాలు పంట దెబ్బతిని రైతాంగం అంతా దిక్కుతోచని స్థితిలో ఉందని అన్నారు. ఎకరాకు 1318 అనే రకాన్ని పండించారని ఈ వర్షాల వలన క్రాప్ అంతా కూడా పడిపోయి నీట ప్రవాహంలో విధంగా ఉందని అన్నారు. రైతులు ఎవరిని అడిగినా సంయమం ఇవ్వలేదని దాని వలన వర్షాలకు నష్టపోయామని వాపోతున్నారని అన్నారు. తిరుపతి పురంలో రైతులందరూ ఈ ప్రభుత్వ హయాం లో సంచులు 20 రూపాయలు, 22 రూపాయలు పెట్టి సొంత ఖర్చులతో కొనుక్కుని దాన్యం పట్టుకున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క రైతుకు కూడా టార్పాలిన్ ఇవ్వలేదని విమర్శించారు.కొన్ని సొసైటీల ద్వారా బరకాలు అమ్ముతున్నారని అవి కూడా సబ్సిడీ ఇవ్వట్లేదని వాటిని కొనుకొని అనుచరులు వ్యాపారాలు చేసుకుంటూ అమ్ముకున్నటువంటి పరిస్థితి నియోజకవర్గంలో ఉందని అన్నారు. ఎక్కడా కూడా నీటి సంఘాలు లేవని దానివలన కాలువలు అన్నీ కూడా పాంగిపోయి పంటలన్నీ కూడా మునిగిపోయిన పరిస్థితి ఉందని అన్నారు. దువ్వ గ్రామంలో ఆయితే రైతుల పరిస్థితి దయనీయమైనటువంటి పరిస్థితిలో ఉన్నారని అన్నారు. కాలువలో గట్టుపై ధాన్యం ఆరబెట్టుకోవటం దశాబ్దాలుగా వస్తున్నటువంటి పరిస్థితి అని దాదాపు 100 ఎకరాలు ధాన్యం ఎండబెడితే కనీసం సమాచారం ఇవ్వకుండా ముందస్తు హెచ్చరికలు లేకుండా ఒక్కసారే గేట్లను ఎత్తివేసారని దానివల్ల అక్కడ ఆరబెట్టిన ధాన్యం అంతా మునిగిపోయి వయ్యారులో కొట్టుకు పోయినటువంటి పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. సమస్యలు కూడా తదిపోయి అరబెట్టుకునేటువంటి పరిస్థితిలో రైతులందరూ ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో పంటకు ఇన్సూరెన్స్ కూడా రాసటువంటి పరిస్థితి ఉందని, కొల రైతులకు గతంలో ధాన్యం అమ్ముకున్న తర్వాత కౌలు రైతు అకౌంట్లో డబ్బులు పడే అవకాశం ఉండేదని ఈరోజు వైసిపీఆర్పి ప్రభుత్వం వచ్చిన తర్వాత కౌలు రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాం లో కౌలు రైతుల ఖాతాలో డబ్బులు పడేవని అన్నారు. ఈ విధంగా అన్యాయపు విధానంతో దారుణంగా చేసినటువంటి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని అన్నారు. 1318 రకం ధాన్యం పూర్తిగా పడిపోయి ఎవరికీ కూడా చేతికి అందనటువంటి పరిస్థితి ఉందన్నారు. రెండు రోజులు తడుస్తుంటే ప్రతి రాశిలో కూడా మొలకలు వచ్చేటువంటి పరిస్థితి ఉందని అన్నారు. రైతులందరికీ కూడా న్యాయం చేయాలని వారందరికీ కనీసం30000 రూపాయలు నష్టపరిహారం అందించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేశారు. చిత్త శుద్ధితో రైతులను ఆదుకుని విధంగా రైతుల పట్ల సానుభూతితో రైతులందరికి న్యాయం చేసే విధంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైతులకు అవకాశం కల్పించాలని అన్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడదాం ఆంధ్ర ద్వారా క్రీడా ప్రతిభకు అవకాశాలు



ప్రభాతవార్త కొయ్యలగూడెం :బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జేబీ శ్రీలక్ష్మి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి ఆడదాం ఆంధ్ర కిట్ నో ఆవిష్కరించారు ఈ సమావేశంలో ఎంపీపీ గంజి మాల రామారావు విగ్రహానికి పూలమాలవేసి క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపీపీ గంజిమాల రామారావు అన్నారు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి సంక్షేమ ఫలాలలో ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ఒకటని చెప్పారు ఈ క్రీడల గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి లో పోటీలు నిర్వహిస్తారని ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్వామి వార్డు మెంబర్ పి రవికుమార్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# అంబేద్కర్ కు ఘన నివాళి

నరసాపురం:ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలు అనుగుణంగా మన రాష్ట్రంలో పాలన సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు.... బుధవారం స్థానిక టాక్సీ స్టాండు వద్ద ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా పాల్గొని భారతరత్న డా బి.ఆర్ అంబేద్కర్ 67, వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమైన మన భారతదేశంలోనే అమలు అవుతుందని, అంతటి పెద్ద రాజ్యాంగాన్ని వ్రాసిన ఘనత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి బర్రి.శ్రీ వెంకట రమణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ డొంగ మురళి. అసోసియేషన్ అధ్యక్షుడు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిర్రె బాబూరావు, వేగుల గంట కృష్ణమూర్తి, తాడి నాగభూషణం, తదితర నాయకులు పాల్గొన్నారు.



# తేమశాతంతో సంబంధంలేకుండా ధాన్యం

## కొనుగోలు చేస్తాం మంత్రి కారుమూరి



మొగల్తూరు: డిసెంబరు 6 ప్రభాతవార్త : తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని, ప్రభుత్వం రైతులకు అండగా వుంటుందని, ఆందోళన చెందవద్దని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు బుధవారం మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామ శివారు నేటి మునిగిన వరి చేలను, ధాన్యం రాశులను మంత్రి కారుమూరి పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి వరిసాగు చేస్తే అనుకొకుండా రాష్ట్రంలో తూఫాన్ రావడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతును అదుకోనేవిధంగా ప్రభుత్వం పరంగా రైతులు ఇబ్బంది పడకుండా విధంగా తేమతో సంబంధం లేకుండా ధాన్యాన్ని రైతుల నుంచి మిల్లర్లు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. తుపాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమాయాత్తం చేశారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పశ్చిమగోదావరి తుఫాన్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీసి సహాయక చర్యలపై ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు. భారీ వర్షాల కారణంగా కళ్ళాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రైసు మిల్లర్లను కోరామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో పలు సడలింపులు జారీ చేసిందని ఆఫ్ లైన్లో కొనుగోలు, జిపిఎస్ లేకపోయినా తమ స్వంత వాహనాలు వినియోగించు కోవచ్చునని ఆయన తెలిపారు. రైతులు ఇంకా కోతలు కొయ్యని వరి పంటలను అధికారులు సలహాలు పాటించి కోతలు కోసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, తహాశీల్దారు జి. అనితా కుమారి, వ్యవసాయ శాఖ అధికారి యస్. అబ్దుల్ రహీమ్, రైతులు, రైతు భరోసా కేంద్రం, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# చెరువులో పడి వ్యక్తి మృతి



జీలుగుమిల్లి–ప్రభాతవార్త : మండలంలోని కామయ్యపాలెం ఊర చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం మండలంలోని బర్రింకలపాడు గ్రామానికి చెందిన చిర్రి ముత్యాలరావు (23) వ్యక్తిగత పనుల మీద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం పాపిడి గూడెంకు వెళ్ళాడు. అనంతరం కామయ్యపాలెం మీదుగా బర్రింకలపాడుకు బైక్ పై వస్తుండగా, కామయ్యపాలెం సమీపంలో ఉన్న ఊర చెరువు వద్ద రోడ్ మీద అప్పటికే భారీ వర్షం తో ప్రవాహం ఊర చెరువులో కలుస్తుంది. బైకు పై రోడ్డును దాటే క్రమంలో ప్రవాహంలో కొట్టుకుపోయి ఊర చెరువులో గల్లంతయ్యాడు. దీంతో బుధవారం ఉదయం పోలీసులు, గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టగా మోటార్ సైకిల్ లభ్యం కాగా, సాయంత్రం ముత్యాలరావు మృతదేహం లభ్యం అయ్యింది. సంఘటన స్థలాన్ని జీలుగుమిల్లి సిఐ బి వి రావు, ఎస్సై చంద్రశేఖర్, ఐటీడీఏ పీఓ సూర్య తేజ పరిశీలించారు.

# మండలంలో పోత్తూరి సుడిగాలి పర్యటన



మొగల్తూరు డిశంబర్ 6 ప్రభాతవార్త : గత నాలుగు రోజులనుండి బంగాళాఖాతంలో ఏర్పడిన తూఫాన్ కారణంగా అధిక వర్షాలు కురిసి వరిసాగు రైతులను ,కూరగాయలరైతులను ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకుని నష్టపరహారం చెల్లించాలని నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరు రామరాజు డిమాండ్ చేశారు బుధవారం మొగల్తూరు మండలం పలు గ్రామాలలో ఉన్న రైతులను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పరామర్శించారు అనంతరం నీట మునిగిన హెూరిసేలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే రాజు అనే నినాదం తప్ప రైతులకు ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని కొనియాడారు గత ప్రభుత్వంలో రైతులకు ఇటువంటి తుఫాను వచ్చిందంటే అధికారులు చేత అంచిన వేయించి వెంటనే నష్టపరిహారం చెల్లించేవారు అన్నారు ఈ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవన్నారు రైతులు అప్పులు చేసి పుస్తెలు తాకట్టు పెట్టి వరిసాగు చేస్తుంటే తీరా పంట చేతికొచ్చేసరికి ప్రకృతి వైఫల్యం వల్ల పూర్తిగా నష్టపోతున్నాడని వాపోయారు అలాగే రోడ్లు గోదావరి మించి తలపిస్తుందన్నారు రోడ్డుమీద నీరు ఏరులై పారుతున్నాయని అన్నారు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారి నీట మునిగి తడిసిన ధాన్యానికి ఎటువంటి సడలింపులు లేకుండా తక్షణమే వారికి న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుబ్బల నాగరాజు మరియు మొగల్తూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి :బి జె పి వర్మ



భీమవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త : భీమవరం మండలం యనముదురు గ్రామంలో మిచోంగ్ తుఫాను దాటికి నీట మునిగిన పొలాల రైతులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస వర్మ పరామర్శించారు. 4500 ఎకరాలు నీట మునగడం ఎంతో బాధాకరమని రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కాగిత సురేంద్ర, మండల అధ్యక్షులు రాట్నల సత్యనారాయణ, అసెంబ్లీ కోకన్వీనర్ కృష్ణంరాజు, షేక్ మొహిద్దిన్, సోమరాజు, అరసవల్లి మణికంఠ, శనగవరపు గోవర్ధన్ యనమదుర్ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 67 వ వర్ధంతి...



భీమవరం డిసెంబర్ 6 ప్రభాతవార్త :రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు,పార్టీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, గంటా సుందర్ కుమార్, చిగురుపాటి సందీప్, పాలపర్తి జొనా, మానుకొండ ప్రదీప్, భలే ఏసుబాబు, కోడె యుగంధర్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కోమటి రాంబాబు, రేవూరి గోగిరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు,ఏ ఎస్ రాజు, గాదిరాజు సుబ్రహ్మణ్య రాజు,అల్లూరి రాజేష్, కరిముల్లా భాషా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహించే మిల్లర్లపై చర్యలు తప్పవు : జేసీ లావణ్య హెచ్చరిక

## -రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



ప్రభాతవార్త–ఏలూరు : ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి హెచ్చరించారు. తూఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను బుధవారం జిల్లాలో విస్తృతం గా పర్యటించి జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా దెందులూరు మండలం సీతంపేట గ్రామంలో రోడ్లపై ధాన్యం ఆరబోసిన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ తూఫాన్ కారణంగా పంట దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. గోనెసంచుల కొరత లేదని, రైతులకు అవసరమైన గొనె సంచులను ఆర్బీకేల ద్వారా అందిస్తున్నామన్నారు. గొనె సంచులు అవసరమైన రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో పొందవచ్చని, ధాన్యాన్ని కూడా రైతుభరోసా కేంద్రంలో లేదా ఆఫ్ లైన్ విధానంలో తమకు దగ్గరలోని రైస్ మిల్లులకు అందించవచ్చన్నారు. ప్రభుత్వం రైతులకు ఈ విధమైన వీలును కల్పించిందన్నారు. అనంతరం సీతంపేట లోని సువర్ణ రైస్ మిల్లుని సందర్శించారు. ధాన్యం సేకరణకు సంబంధించి వివరాలను, ధాన్యం సేకరణ నమోదు చేసే రిజిస్టర్ గురించి రైస్ మిల్ సిబ్బందిని జేసీ ప్రశ్నించారు. రైస్ మిల్ సిబ్బంది సరైన సమాధానం చెప్పకపోవడంతో జేసీ సదరు రైస్ మిల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కష్టకాలంలో అన్నదాతకు అండగా ఉండి, ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ధాన్యం సేకరణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, సంబంధిత రైస్ మిల్ ధాన్యం సేకరణపై వివరాలను సమర్పించాల్సిందిగా జేసీ ఆదేశించారు. జేసీ వెంట తహసీల్దార్ నాంచారయ్య, పౌర సరఫరాల సంస్థ డిఎమ్ మంజుభార్గవి, వ్యవసాయ శాఖాధికారులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జేష్ట రామకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి



ప్రభాతవార్త కొయ్యలగూడెం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం వలన అన్ని వర్గాలవారు తమకు అందే నటువంటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు ఈ సమావేశంలో పూలపల్లి వెంకట్రావు, ఆకుల అరుణ, బెలని శ్రీను, కేసు బాబు ,బలుసు నాగేశ్వరరావు, పెండ్యాల రమాదేవి, దుర్గాదేవి, ఝాన్సీ, దుర్గారావు,

## ఎండిఓ కార్యాలయం లో అంబేత్కర్ జయంతి

అత్తిలి – డిసెంబర్ 6( ప్రభాత వార్త ):అత్తిలి మండలం, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీఓపూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండి .అమీలు జమా , పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో వి.వి.వి.యస్.రామారావు , విస్తరణ అధికారి యమ్. శ్రీనివాసరావు ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దువ్వ రైతులను ఆదుకోండి : విడివాడ

అత్తిలి – డిసెంబర్ 6( ప్రభాత వార్త ):తణుకు మండలం దువ్వ గ్రామంలో అకాల వర్షలు వల్ల దువ్వ వయ్యేరు గట్టు వద్ద ధాన్యం నష్ట పోయిన రైతులను తణుకు జనసేన ఇంచార్జి విడివాడ రామచంద్రరావు పరామర్శించారు. వందలది బస్తాలు ధాన్యం వయ్యేరులో కొట్టుకుపోవడం బాధాకరం అన్నారు. మంత్రి కారుమూరి 98శాతం ధాన్యం ఓబ్బిడి అయ్యాందన్నార ని దువ్వలో 50ఎకరాల ధాన్యం రైతులు ధాన్యం కొట్టుకుపోయి ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని ప్రశ్నించారు. రైతులకు సకాలంలో సంచులు ఇవ్వక ఆర్బీఐ కేంద్రాల వద్ద సరైన సమాధానం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే రైతాంగానికి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, సంచులు అందజేయాలని రామచంద్ర రావు డిమాండ్ చేశారు. తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, గ్రామ అధ్యక్షుడు శ్రీరాములు చిన్ని, దువ్వ తణుకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుక



పోడూరు, డిసెంబర్ 06, ప్రభాత వార్త : మ%శీ%డలంలోని పోడూరు కొత్తపేటలో బుధవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి ని పురస్కరించుకుని సంఘస్తులు, పెద్దలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కొత్తపేటలోని గంగన్న చెర్వు లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో కె వెంకటేశ్వర్లు, కె మోహనరావు, ఎస్ నాగేశ్వరావు, ఎస్ పృద్వి, జి గిరిబాబు, ఎం అంజిబాబు, వి రాజు, బాబీ, చంటి, రవీంద్ర, బాబురావు, నారాయుడు , సంఘస్తులు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 6: రైతు కన్నీరు కదిలిస్తోందని, తుపాను నష్టం అంచనాలకు అందకుండా ఉందని, నిర్లక్ష్యాన్ని వదిలి ప్రభుత్వం కచ్చితంగా రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగు దేశం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు అన్నారు. మండలం లోని తోలేరులో తుఫాను తో నష్టపోయిన ఇళ్లను, పంటచేలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ రైతు కుటుంబాన్ని ఆదుకునే విధంగా తక్షణ సాయం కింద ప్రతి రైతుకి 20 వేల రూపాయిలను ఆర్థిక సాయం అందించాలన్నారు. గోవిందరావు మాట్లాడుతూ కాలువలు మరమ్మతులు చేసి ఉంటే ముంపు సమస్య వచ్చేది కాదని, రైతుల ఆవేదన, బాధ చూసిన ప్రభుత్వంలో ఉన్నవారు చలించాలన్నారు. పరిస్థితులు చక్కబడిన తర్వాత ప్రతి గింజా కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని, ప్రతి గింజా కొనుగోలు చేసే వరకు జనసేన, టీడీపీ కలసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. రైతుల పక్షాన నిలబడతామని, ఆర్థిక సాయం అందించాలని, పండిన పంటను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ళ నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు బాలాజీ, ఎంపిటిసిలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉపాధి హామీ వేతనదారులు : డ్వామా పిడి

## -ముమ్మరంగా సహాయక చర్యలు :



ప్రభాతవార్త–ఏలూరు : తుఫాన్ కారణంగా జిల్లాలో కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో నీటిని మళ్లించే చర్యలను ఉపాధి హామీ వేతన దారుల ద్వారా చేపట్టామని డ్రామా పీడీ ఎ.రాము తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభించిన ఈ పనులు జిల్లాలో ముమ్మరంగా సాగుతున్నాయి అన్నారు. ముఖ్యంగా పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా ఆ నీటిని బయటికి పంపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. బుధవారం కలిదిండి మండలం సాన రుద్రవరం గ్రామంలో గుర్రపు డెక్కను తొలగించే పనులను స్థానిక ఎంపీపీ చందనపు ఉమామహేశ్వర రావు తో కలిసి డ్రామా పిడి ఎ.రాము పర్యవేక్షించారు. లాల్వా డ్రైన్ లో కూడుకుపోయిన గుర్రపు డెక్కన్ తొలగించడం ద్వారా 13 వందల ఎకరాల కు మురుగునీరు బయటకు వెళ్లి పంట నష్టాన్ని నివారించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి హామీ వేతనదారులతో చేపట్టిన పనులు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, స్థానిక రైతులు వ్యక్తం చేశారు. అదేవిధంగా చింతలపూడి మండలం ప్రగడవరం లోఉన్న ధాన్యం బస్తాలను ఉపాధి హామీ వేతనందారుల ద్వారా ట్రాక్టర్ పై తరలించి వర్షం నీటిలో తడవకుండా కాపాడారు. లింగంపాలెం మండలం గుడిచర్లలో కూడా చేసే కార్యక్రమంలో ఉపాధి హామీ వేతన్దారులు రైతులకు సహకరించారు. ముసునూరు మండలం వలసపల్లి గ్రామంలో నీట మునిగిన మిర్చి పంటను సురక్షిత ప్రాంతానికి తరలించడంలో రైతులకు ఉపాధి హామీ వేతన దారులు సహకరించారు. ముసునూరు మండలం చింతలపల్లి గ్రామంలో ఉపాధి హామీ వేతనదారులు తడిచిన వరి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. ముదినేపల్లి మండలం నారాయణపురం డ్రైనేజీ, కైకలూరు మండలం రాజపట్నం లో కూడా ధాన్యం ఒబిడి చేయడంలో రైతులకు సహకరించి రైతుల కృతజ్ఞతలు పొందారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి- మాజీ ఎంపీ మాగంటి



మండవల్లి డిసెంబర్ 6 (ప్రభాత): తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) అన్నారు. మండలంలోని పెరికెగూడెం గ్రామంలో మిచాంగ్ తుఫాను కారణంగా మునిగిన వరి పంటను బుధవారం టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతాంగం తుఫాను కారణంగా ఎంతో నష్టపోయారని కానీ ప్రభుత్వం ఇప్పటివరకు నష్ట నివారణ చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. అనంతరం మండవల్లి ప్రధాన సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు(కొండా), త్రినాథ్ రాజు, జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, చాబత్తిన విజయ్, ముళ్ళపూడి సత్తిబాబు, వీరాబత్తిన సుధా,మారగాని మురలీకృష్ణ, పడమట వాసు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి



అత్తిలి – డిసెంబర్ 6( ప్రభాత వార్త ): రాజ్యాంగ నిర్మాత, డా.బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు.అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ గారు,మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ , సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్ బుడితి సుజన్ కుమార్ ,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకపెయ్యి రామకృష్ణ ,బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు, చిటికెన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అత్తిలి గ్రామ పంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ గంట విజేత నాగరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో అత్తిలి బోర్డు సభ్యులు గారపాటి నాగరాజు పంచాయతీ సెక్రెటరీ కే సుజాత గ్రామ సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు. అత్తిలి పోస్ట్ ఆఫీస్ లో డాక్టర్ బి.ఆర్ . అంబేత్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పోస్ట్ మాస్టర్ సీహెచ్ . వి. సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. అత్తిలి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్స్ పి .రామ శర్మ , డివి . రమణ మూర్తి ఆధ్వర్యంలో అంబేత్కర్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఎన్ ఏసెస్ ప్రోగ్రాం ఆఫీసర్ బీర శ్రీనివాసరావు , పిల్లి వెంకటేశ్వరరావు , రంగా , శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. పాలూరు లో సర్పంచ్ తనుకొండ దయా మణి , ఉప సర్పంచ్ రాపేటి సింహాచలం ,ఎంపిటిసి శరకడం రామలింగ విష్ణు మూర్తి ఆధ్వర్యంలో అంబేత్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రేలంగి గ్రామంలో సర్పంచ్ చే్బోలు స్వరాజ్యం , పెద్దిరాజు ఆధ్వర్యంలో అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మాజీ ఎమ్మెల్యే నివాళులు ........

తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ డాక్టర్ బిఆర్ అంబేత్కర్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం కు ఎదురుగా గల అంబేత్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేత్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని శ్లాఘించారు.

# పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేత్కర్ వర్ధంతి

అత్తిలి – డిసెంబర్ 6( ప్రభాత వార్త ):తణుకు ఆల్ ఇండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి హాస్టళ్లలో ఘనంగా నిర్వహించారు.పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్, ముఖ్య అతిధి గా డి.ఎస్.పి కె అరవింద్ ,సిఐ నాగరాజు ,హాస్టల్ వార్డు మేరీ కమల దేవరకొండ, అభిషేక్ సురేష్ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పూల మాలలు వేసి నివాళులర్పించారు . డి.ఎస్.పి కే అరవింద్ మాట్లాడుతూ అంబేద్కర్ నిరంతరం కష్టపడి చదివి ఉన్నత స్థితికి వచ్చారని అన్నారు. పొట్ల సురేష్ మాట్లాడుతూ సమ సమాజం రావాలంటే చదువు ఒక్కటే మార్గమని బాగా చదివి భావితరాలకు ఆదర్శంగా యువత ఉండాలని అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 6: మండలంలోని రాయకుదురులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ గెడ్డం భారతి భాస్కరరావు, కార్యదర్శి పి. దుర్గా ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ గెడ్డం భారతి మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన అందరినీ ఆదుకుంటాం: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 6: తుఫాను వలన నష్టపోయిన అందరిని ప్రభుత్వం ఆదుకుంటుందని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తోలేరు గ్రామంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. గ్రామంలో తుఫాను వల్ల నష్టపోయిన గృహాలను ఎమ్మెల్యే సందర్శించి బాధితుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చుట్టుపక్కల పంటచేలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం నుండి రైతులందరికీ సాయమందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

## నీట మునిగిన వరి పొలాల తొలగింపునకు తక్షణ చర్యలు: ఆర్డీవో



పోడూరు, డిసెంబర్ 06, ప్రభాత వార్త : తుపాను ప్రభావంతో వరి పంట పొలాల్లో వర్షపు నీరు తొలగింపునకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్డీవో ఎం. అచ్యుత్ అంబరీశ్ అధికారులకు సూచించారు. మండల పరిధిలోని పెనుమదం, చిట్టీతగుంటలలో ముంపునకు గురైన వరి పొలాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిసిన భారీ వర్షానికి ఈదురుగాలుకు పంట నీట మునిగిందన్నారు. తక్షణం జేసీబీని ఏర్పాటు చేసి మురుగుకాలువకు నీరు మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఉపాధి కూలీలచే పంట బోదెలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఆయన సూచన మేరకు జేసీబీతో పనులను అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్వీ కృష్ణారావు, ఏవో జి.సత్యనారాయణ, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్, ఆర్ఏ కె.రాంబాబు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం



పెనుమంట్ర, డిసెంబర్–06, ప్రభాతవార్త: తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఇన్సూరెన్స్, పంట నష్టపరిహారం ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం అన్నారు.బుధవారం పెనుమంట్ర మండలం ఆలమూరు పాలమూరు గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో నేలకొరిగిన పంట పొలాలను, ధాన్యం రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సార్వ పంటకు అధిక పెట్టుబడులు పెట్టామని చేతి కింద వచ్చిన పంట తుఫాన్ రూపంలో ఆవిరి అయి పోయిందని వాపోయారు. తక్షణమే రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుసంపూడి సుబ్బరాజు, నేతలు చింతపల్లి తిరుమలరావు, పిల్లి సాయి, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను విస్మరించారు.



పోడూరు, డిసెంబర్ 06, ప్రభాత వార్త : సీఎం జగన్మోహన్రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు అధ్యక్షురాలు పీతల రాజమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ పిలుపు మేరకు పెనుమదంలో బుధవారం అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం అందజేత కార్యక్రమం నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అంగన్వాడీ కార్యకర్తల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెకు చేపట్టనున్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.




# ప్రొటీస్ గడ్డపై గెలవడం అంత సులువేమీ కాదు!

## టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డమీద టెస్టు సిరీస్ గెలవడం అంత సులువేమీ కాదని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. సఫారీ పిచ్‌లపై బ్యాటింగ్‌చేయడం భారత బ్యాటర్లకు సవాలుతో కూడుకున్నదని అన్నాడు. ఐసిసిర్యాంకింగ్స్‌లో టెస్టు, వన్డే, టి20 ఇలా మూడు ఫారానమట్లలో నంబర్‌వన్‌గా కొనసాగుతున్న టీమిండియా ఇప్పటివరకూ దక్షిణాఫ్రికాతో ఒక్క టెస్టు సిరీస్‌కూడా గెలవలేదు. పటిష్టమైన జట్టుగా పేరొందిన భారత్ ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌లో రెండుసార్లువరుసగా ఫైనల్ చేరినప్పటికీ ప్రొటీస్ గడ్డమీద జెండా పాతలేకపోతోంది. అయితే తాజా పర్యటననేపథ్యంలో ఆ అపవాదు తొలగించాలని రోహిత్‌సేన పట్టుదలగా ఉంది. దక్షిణాఫ్రికా టూర్‌లోతాము ప్రతి ఒక్క ఆటగాడు ఒకే రీతిలో ఆడాలని తాము కోరుకోవడంలేదన్న ద్రవిడ్ ప్రతి ఒకనకరికోసం ప్రత్యేకప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు తెలిపాడు. ముఖనయంగా యువ ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఆడేలా చూడటమే లక్ష్యమని అన్నాడు. అలాంటపుడే వారినుంచి మానయచ్ విన్నింగ్స్ రావాలని ఆకాంక్షిసానతమన్నాడు. కాగా ఈనెల 10ఉంచి ప్రారంభం అవుతున్న దక్షిణాఫ్రికా టైర్‌లో టీమిండియా తొలుత టి20, వనేనడ సిరీస్‌లు ఆడుతుంది. ఆ తర్వాత 26వ తేదీనుంచిసెంచూరియన్, కేప్‌టౌన్ వేదికగా రెండు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌లో పాల్గొంటుంది.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపిన బిష్ణోయ్



**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువబౌలర్ రవిబిష్ణోయ్ సతానత చాటాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ఐదు మానయచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొమ్మిది వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా బిష్ణోయ్‌నిలిచి ఏకంగా టి20 బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరాడు. గతవారం 664 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్న బిష్ణోయ్ ఐదు మ్యాచ్‌ల్లో సత్తాచాటి ఏకంగా టాప్‌లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం బిష్ణోయ్‌ఖాతాలో 699 పాయింట్లు ఉన్నాయి. ఆ తర్వాతరషీద్‌ఖాన్ 6982 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. 679 పాయింట్లతో వనిందు హసరంగ ఆదిల్‌రషీద్ సంయుక్తంగా మూడో ప్లేస్‌లో ఉన్నారు. ఇక టి20 బౌలర్ల రానయంకింగ్స్‌లో భారత్‌నుంచి టాప్ పదిలో ఉన్న ఏకైక బౌలర్ బిష్ణోయ్ కావడం గమనార్హం. అక్షర్‌పటేల్ 11వ స్థానంలో ఉన్నాడు. ఇక టి20 బ్యాటర్ల పరంగాచూస్తే టీమిండియా టి20 కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం 855 పాయింట్లతో టాప్‌వన్ ప్లేస్‌లో ఉన్నాడు. తర్వాత స్థానంలో మహ్మద్‌రిజ్వాన్ ఉన్నాడు. ఆతడి ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. తర్వాత ఎయిడెన్ మార్‌క్రమ్(756), బాబర్ ఆజమ్ 734లు ఉన్నారు. ఇక భారత్‌ఇంచి టాప్ పదిలో రుతురాజ్ గైక్వాడ్ 688 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబ్ అల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే టీమిండియా ప్లేయర్ హార్ధిక్ పాండ్యా మూడోస్థానంలో ఉన్నాడు. ఇక జట్ల ర్యాంకింగ్ విషయానికి వస్తే 265 రేటింగ్ పాయింట్లతో టీమిండియా అంతర్జాతీయ టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. రెండోస్థానంలో ఇంగ్లండ్ 259 పాయింట్లతో ఉంది.

## బంగ్లాబ్యాటర్ ముష్పికర్ చెత్తరికార్డు!

**మీర్పూర్:** బంగ్లాదేశ్ వికెట్‌కీపర్ బ్యాటర్ ముష్పికర్ రహీమ్ చెత్తరికార్డు సాధించాడు. కివీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో అనూహ్యరీతిలో ఔట్ అయిన రహీమ్ బానయటింగ్‌చేస్తున్న సమయంలో డిఫెన్స్ ఆడిన బంతి వికెట్లమీదకు రావడంతో చేతితో ముష్పికర్ వెంటనే అడ్డుకున్నాడు. దీనితో అంపైర్లు అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్‌ప్రకారం ఔట్‌గాప్రకటించారు. దీనితో ఆతడు నిరాశతో పెవిలియన్ చేరాడు. తొలిటెస్టులో విజయం సాధించిన బంగ్లాజట్టు మీర్పూర్ వేదికగా కివీస్‌తో రెండో టెస్టులో తలపడుతోంది. బంగ్లా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా 41వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. కైల్ జేమిసన్ బౌలింగ్‌లోముష్పికర్ రహీమ్ డిఫెన్స్ ఆడిన బంతి బౌన్స్ అయి వికెట్లమీదకు దూసుకొచ్చింది. దీనితో వికెట్లను తాకుతుందనే భయంతో ముష్పికర్ ఆబాల్‌ను చేత్తో పక్కకు నెట్టేసాడు. బంతిని అడ్డుకున్నాడనే కారణంతో న్యూజిలాండ్‌ప్లేయర్లు ఔట్‌కోసం అప్పీలుచేసారు. కివీస్ అప్పీలుపై సంప్రదింపులు జరిపిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతినిముష్పికర్ రహీమ్ ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకున్నట్లు తేలడంతో అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్ నిబంధన కింద రహీమ్‌ను ఔట్ అయినట్లుప్రకటించారు. దీనితో 35పరుగులు చేసిన రహీమ్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు. 18 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది క్రికెట్‌రూల్స్ పూర్తిగా తెలిసిన ఆటగాడు ఇలా ఔట్‌కావడంపై నెటిజన్లు చెడుగుడు ఆడేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకూ పదిమంది ఆటగాళ్లు ఈ రకంగా ఔట్ కాగా 11వ ప్లేయర్‌గా రహీమ్‌చేరాడు. ఈజాబితాలో భారత మాజీఆటగాడు మొహిందర్ అమర్‌నాథ్‌కూడా ఉన్నాడు. ముష్పికర్ బంగ్లాతరఫున ఇప్పటివరకూ 37 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 265 వన్డేలు, 102 టి20లు ఆడిన అనుభవం ఆతడి సొంతం.



## పాండ్యా బాటలోనే మహ్మద్‌షమీ

### టైటాన్స్ మరో షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2024సీజన్ సమీపిస్తుండటంతో గుజరాత్ టైటాన్స్‌కు మరో షాక్ తగిలింది. జట్టు కెప్టెన్ హార్ధిక్ పాండ్యా జట్టును వీడి తన పాత ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. క్యాష్‌డీల్‌ట్రేడింగ్ ద్వారా పాండ్యాను ముంబయి ఇండియన్స్ తమ జట్టులోకి తెచ్చుకుంది. హార్ధిక్ పాండ్యా కాంట్రాక్టు ధర రూ.15 కోట్లతోపాటు భారీ మొత్తంలో బదలీఫీజును కూడా గుజరాత్ టైటాన్స్‌కు చెల్లించి ట్రేడ్‌చేసింది. అయితే స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ కూడా హార్ధిక్ బాటలోనే వెళుతుండటంతో టైటాన్స్‌కు మళ్లీ షాక్ తగిలింది. షమీని ట్రేడింగ్ చేసానతమని ఒకఫ్రాంచైజీ కోరిందని టైటాన్స్ సిఇఒ కల్నల్ అర్విందర్‌సింగ్ తెలిపారు. అయితే టైటాన్స్ మేనేజ్‌మెంట్‌ను కాకుండా సపోర్టింగ్ స్టాఫ్‌ను కలిసారన్నాడు. బిసిసిఐ,ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అన్నాడు. అయితే మహ్మద్ షమీ ఆసక్తితోనే ఆ ఫ్రాంచైజీ సంప్రదించిందని ప్రచారం. ఆ ఫ్రాంచైజీ ఆర్సీబీ అయి ఉంటుందని ఫానయన్స్ చెపుతున్నారు. రిటెన్షన్‌ప్రక్రియ ముగిసిని ట్రేడింగ్‌కు 12వరకూ ఛాన్స్ ఇచ్చారు. దీనితో పక్కజట్లలోని ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు గ్యాలం వేస్తున్నాయి. ఈనెల 19న ఐపిఎల్ మినీ వేలం జరుగనున్నది.

## లియోనల్ మెస్సీకి టైమ్స్ అవార్డు!



**బుడాపెస్ట్:** అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ మరో అరుదైన గౌరవం సాధించాడు. టైమ్ మ్యాగజైన్ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. మెస్సీ ఈ ఏడాది జులైలో మియామి క్లబ్‌లో చేరాడు. మొఇత్తం 14 గేమ్స్ ఆడి 11 గోల్స్‌కొట్టి జట్టును తొలిసారి లీగ్ విజేతగా నిలిపాడు. గతంలో అసాధ్యంగా కనిపించినవాటిని ఈఏడాది మెస్సీ సుసాధ్యం చేసాడు. ఆతడు ఇంట్ మియామి జట్టుకు సంతకంచేసి అమెరికాను ఏకంగా సాకర్‌దేశంగా మార్చేశాడని టైమ్స్ పత్రిక ప్రశంసించింది. మెస్సీరాకతో ఎంఎల్ఎస్ టోర్నీ వీక్షకుల సంఖ్య భారీగాపెరిగిందని టైమ్ వెల్లడించింది. టికెట్‌ధరలు, విక్రయాలు కూడా బాగాపెరిగాయని వివరించింది. టైమ్‌నుంచి గతంలో ఈ అవార్డు అందుకున్న మైకెల్ ఫెల్ప్స్ (స్విమ్మింగ్), సిమోన్ బైల్స్(జిమ్నాస్టిక్స్) వంటి వారి సరసన మెస్సీచేరాడు. ప్యారిస్ సెయింట్ జర్మన్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించిన మెస్సీ కాంట్రాక్టు ముగియగానే తన పుట్టిల్లు వంటి బార్సిలోనా క్లబ్‌లో తిరిగి చేరాలనుకున్నాడు. కానీ మియామీ లేదా సౌదీ లీగ్‌లో ఆడాలనిభావించాడు. ఈనేపథ్యంలోనే 20 మిలియన్ డాలర్లకు మియామి ఒప్పందం చేసుకుంది. ఎనిమిదోసారి బాలన్ డి ఓర్ అవార్డును మెస్సీ సాధించాడు. ఈ అవార్డుపొందినవారిలో క్రిస్టియానో రొనాల్డో ఐదుసార్లు పొందిన రికార్డు ఆతనిపేరిట ఉంది.

## దక్షిణాఫ్రికా టూర్‌కు దీపక్‌చాహర్ దూరం!

**ముంబయి:** గాయంతో చాలారోజులు గ్రౌండ్‌కు దూరం అయిన టీమిండియా బౌలర్ దీపక్ చాహర్ ఆస్ట్రేలియాతో జరిగిన టి20 సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈనరకమంలోనే పదినుంచి దక్షిణాఫ్రికాతోజరిగే వన్డే, టి20 సిరీస్‌లకు కూడా ఎంపికయ్యాడు. నాలుగో టి20 ఆడిన చాహర్ ఆసీస్‌తో ఐదో టి20కి మెడికల్ ఎమర్జన్సీ కారణంగా ఇంటికి వెళ్లిపోయాడు. దీపక్ చాహర్ తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి వెళ్లాల్సి వచినచంది. అయితే ్రటీస్‌తో టి20, వన్డేసిరీస్‌లు ఆడేందుకు మొదటి విడతలో భారత ఆటగాళ్లు దక్షిణాఫ్రికాకువెళ్లారు.

కానీ దీపక్ చాహర్ మాత్రం విమానం ఎకనకలేదు. దీనితో ఆతడు ఈపర్యటనకు అందుబాటులో ఉండకపోవచ్చన్న ప్రచారం పెరిగింది. చాహర్ తండ్రి లోకేంద్రసింగ్ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురికాగా ప్రస్తుతం యుపిలోని ఆలీఘర్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. తన తండ్రి ఆరోగ్యం విషమించడంతోనే తాను జట్టును వదిలి ఆసుపత్రికి వెళ్లినట్లు దీపక్ చాహర్ వెల్లడించాడు. సరైన సమయానికి ఆసుపత్రిలో చేర్చామని, పరిస్థితి ప్రమాదకరంగా మారేదన్నారు. నాన్న ఆరోగ్యం లేనందువల్ల మనసుపెట్టి ఆడలేనని అందుకే జట్టును వదిలి వచ్చేసానని అన్నాడు. నాన్న ఆసుపత్రినుంచి బయటపడ్డాకనే దక్షిణాఫ్రికాకువెళతానని, ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలక్టర్లతో మాట్లాడానని చెప్పాడు.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మహిళలకు సముచిత స్థానం అందిస్తుందని నిర్మలా సీతారామన్ ప్రయాణం నిరూపిస్తోంది. ఈ క్రమంలో ఆమె డిఫెన్స్, ఫైనాన్స్ శాఖలను నడిపి రికార్డు సృష్టించారు. ఈ క్రమంలోనే తాజాగా ఫోర్బ్స్ విడుదల చేసిన శక్తివంతమైన మహిళల జాబితా 2023లో ప్రపంచ వ్యాప్తంగా 100 మందిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చోటు దక్కించుకున్నారు. ఈ యేడాది ఆమె 32వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో రాజకీయాలు, వ్యాపారం, ఆర్థికం, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ సహా వివిధ రంగాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళలు ఉన్నారు. రాజకీయాలు, విధానాల్లో చేసిన కృషికి 64యేళ్ల నిర్మలా సీతారామన్ ఫోర్బ్స్ జాబితాలో నిలిచారు. ఫోర్బ్స్‌లో తమదైన ముద్రవేసిన ఇతర ప్రముఖ భారతీయ మహిళల్లో టెక్‌కి చెందిన రోష్నీ నాదర్ 60వ స్థానంలో, సోమ మండల్ 70వ స్థానంలో, కిరణ్ మజుందార్ షా 70వ స్థానంలో ఉన్నారు. ఈ సంవత్సరం ఫోర్బ్స్ జాబితా ప్రధానంగా ఉక్రెయిన్, గాజా వంటి సంఘర్షణ ప్రాంతాల్లో బాలికలకు విద్య, వారి హక్కులు, భద్రత, ఆరోగ్య రక్షణ, లింగ ఆధారిత హింస, వాతావరణ విధానం కోసం జరుగుతున్న ప్రపంచ యుద్ధంపై దృష్టి పెట్టింది.



యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 2023లో అగ్రస్థానంలో ఉన్నారు. యూరోపి యన్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్ క్రిస్టీన్ లగార్డ్ రెండో స్థానంలో ఉన్నారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మూడో స్థానంలో ఉండగా, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో టేలర్ స్విఫ్ట్ 5వ స్థానంలో నిలిచింది. భారత్‌లో తొలి, పూర్తిస్థాయి ఆర్థిక మంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాక ముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియే షన్, బిబిసి వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆర్థిక శాఖతో పాటు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. జాతీయ మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా ఉన్నారు.

## ఐఫోన్ల తయారీకి ఫాక్స్‌కాన్ గుడ్‌బై

**వాషింగ్టన్, డిసెంబరు 6:** ప్రపంచ దిగ్గజ సంస్థ ఆపిల్ తన ఐఫోన్ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని చైనా నుంచి ఇండియాకు మార్చిన విషయం విదితమే. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఇండియా వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాంతో చైనా తర్వాత ఇతర దేశాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్న గ్లోబల్ కంపెనీలకు భారత్ ఆకర్షణీయంగా కనిపిస్తోంది. అందువల్లే ఆపిల్ సంస్థ దేశంలోని చెన్నైలో తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్ ద్వారా ఐఫోన్‌లు తయారుచేస్తోంది. కానీ ప్రస్తుతం అది నిలిచిపోయింది. తైవాన్ టెక్ కంపెనీ ఫాక్స్‌కాన్ ఆపిలన ఐఫోన్లను మన దేశంలోని చెన్నైలో తయారుచేస్తోంది. అయితే తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంపెనీ తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. అక్కడి పరిస్థితులు



ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఐఫోన్‌ల నిలిపివేత ఇంకా కొనసాగుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించాక ఉత్పత్తి తిరిగి ప్రారంభిస్తామని సంస్థ వర్గాలు తెలిపాయి. తమిళనాడు వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను వల్ల కురుస్తోన్న కుండపోత వర్షాలతో చెన్నైలోని ఫాక్స్‌కాన్ ప్లాంట్ వరదల్లో మునిగిపోయింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ చెన్నై సమీపంలోని తమ ఫ్యాక్టరీల్లో ఐఫోన్ ఉత్పత్తిని నిలిపివేశాయి. నగరంలోని అనేక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్లు చేరుకోవడంతో రవాణాకు తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. చైనా నుంచి ఐఫోన్ తయారీని మార్చాలనే క్రమంలో ఆపిల్ తన ఉత్పత్తిని 2020లో ఇండియాకు షిఫ్ట్ చేసింది. ఇప్పుడు భారతదేశం ఐఫోన్ ఉత్పత్తిలో సుమారు 7శాతం వాటాను కలిగి ఉంది. అయితే 2025 నాటికి కంపెనీ తన ఉత్పత్తిని 25శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ లక్ష్యాన్ని అందుకునే దిశగా కంపెనీ తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రస్తుతం కంపెనీలో దాదాపు 35వేల ఉద్యోగులు పని చేస్తున్నారు. గడచిన రెండో త్రైమాసికంలో 25 లక్షల యూనిట్లను తయారుచేసినట్లు తెలిసింది.

## సిమ్‌కార్డుల జారీకి కొత్త రూల్స్

**ముంబై, డిసెంబరు 6:** సిమ్ కార్డుల జారీకి సంబంధించి కొత్త రూల్ అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు అనుసరిస్తున్న పేపర్ ఆధారిత కెవైసి వెరిఫికేషన్ విధానాన్ని టెలికం విభాగం నిలిపివేసింది. దీని స్థానే జనవరి 1 నుంచి డిజిటల్ వెరిఫికేషన్‌ను తీసుకొస్తోంది. దీనిపట్ల ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు సంతోషం వ్యక్తంచేస్తున్నాయి. దీని వల్ల సిమ్‌కార్డుల మోసాలను కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం సిమ్ కార్డుల జారీకి ఫారం నింపాల్సి ఉంటుంది. దీనికి గుర్తింపు పత్రాలు, ఫొటోలు జతచేయాలి. కొన్ని కంపెనీలు మాత్రం ఇప్పటికే డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్‌గా మార్చనున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్నకెవైసి నిబంధనల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు టెలికం విభాగం ఈ నోటిఫికేషన్‌లో తెలిపింది. 2012 నుంచి అనుసరిస్తున్న పేపర్ విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు అందులో పేర్కొంది. డాట్ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల టెలికం కంపెనీలకు మేలు జరగనుంది.



పేపర్ లెస్ విధానం వల్ల కస్టమర్‌ను చేర్చుకునేందుకు ఆయా కంపెనీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇకపై ఆయా కంపెనీలు ఇకపై పూర్తిమొబైల్ ద్వారానే ఈ ప్రక్రియను పూరినత చేయనున్నారు. అలాగే సిమ్ కార్డు మోసాలు కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. సిమ్ కార్డుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న కొన్ని చర్యల్లో భాగంగా కొత్తగా ఈ డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది.

## టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశీయ వాహన పరిశ్రమలో ఉద్గార నిబంధనలు బిఎస్4 నుంచి బిఎస్6కి మారిన నేపథ్యంలో నవంబర్‌లో చారిత్రాత్మక రిటైల్ అమ్మకాలు జరిగాయని పరిశ్రమల సంఘం ఫాడా తెలిపింది. బుధవారం ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేషన్స్ ఫెడరేషన్ (ఫాడా) విడుదల చేసిన నివేదిక ప్రకారం, గత నెలలో మొత్తం 28.54 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. గతేడాది కంటే అమ్మకాలు 18శాతం పెరిగాయి. 2020 మార్చిలో నమోదైన 25.69 లక్షల అమ్మకాల తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం. 'సమీక్షించిన నెలలో విక్రయాలు అత్యధికంగా ప్యాసింజర్ వాహనాల విభాగంలో కనిపించింది. దీపావళి పండుగ సమయంతో పాటు సరఫరా మెరుగ్గా ఉండడం, కొత్త మోడళ్లు మార్కెట్లో అందుబాటులోకి రావడం వల్లే అమ్మకాలు రికార్డుస్థాయిలో నమోదైనట్లు ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా పేర్కొన్నారు. ఫాడా డేటా ప్రకారం, నవంబర్‌లో మొత్తం 22.47 లక్షల ద్విచక్ర వాహనాలు, 3.6 లక్షల ప్యాసింజర్ కార్ల అమ్మకాలు నమోదయ్యాయి. దీపావళి పండుగ, గ్రామీణ మార్కెట్ సెంటిమెంట్, పెరుగుతున్న వ్యవసాయ ఆదాయం కారణంగా ద్విచక్ర వాహనాలు రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి.



## బిఎన్‌పిఎల్ స్టార్టప్ జెస్ట్‌మనీ క్లోజ్..

**ముంబై, డిసెంబరు 6:** గోల్డ్‌మన్ శాక్స్ మద్దతు గల ప్రముఖ ఫిన్‌టెక్ అంకుర సంస్థ జెస్ట్‌మనీ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. వ్యాపారం పునరుద్ధరించడానికి చేసిన యత్నాలు ఫలించకపోవడంతో కంపెనీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో తమ వద్ద పనిచేస్తున్న 150 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. మూసివేతకు సంబంధించిన ప్రక్రియలను పూర్తిచేసే వరకు కొంత మంది కంపెనీతోనే ఉండనున్నట్లు తెలిపింది. జెస్ట్‌మనీ ప్రధానంగా 'ఇప్పుడు కొనండి తర్వాత చెల్లించండి' అధారిత సంస్థ. తొలగించిన ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనం ఇస్తామని జెస్ట్‌మనీ హామీ ఇచ్చినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి ఒకరుతెలిపారు. అలాగే కొత్త ఉద్యోగం వెతుక్కోవడంలోనూ వారికి సహాయం చేస్తామని చెప్పినట్లు



పేర్కొన్నారు. జెస్ట్‌మనీ కొనుగోలు ప్రతిపాదనను విరమించుకుంటున్నట్లు ఫోన్‌పే ప్రకటించిన విషయం విదితమే. ఈపరిణామం తర్వాత కంపెనీ ముగ్గురు సహ వ్యవస్థాపకులు రాజీనామా చేశారు. దీంతో సంస్థ కొత్త నాయకత్వ బృందాన్ని నియమించింది. అయినా మూలధన అవసరాల నిమిత్తం నిధులను సమీకరించడం కష్టంగా మారింది. దీంతో కంపెనీ మూసివేత అనివార్యమైనట్లు స్పష్టమవుతోంది.

## నిఫ్టీ కొత్త రికార్డు

**ముంబై, డిసెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కొత్త రికార్డును అందుకున్నాయి. బెంచ్‌మార్క్ సూచి నిఫ్టీ ఏకంగా 21వేల పాయింట్ల మార్క్‌కు చేరుకుని జీవితకాల గరిష్టాన్ని నమోదుచేసింది. స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 358 పాయింట్లు లాభపడి.. నిఫ్టీ 83 పాయింట్లు పుంజుకుని, ఇదేక్రమంలో నిఫ్టీబ్యాంకు సూచి మాత్రం 178 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 110 పాయింట్ల లాభాన్ని నమోదు చేసింది. ప్రధానంగా ఐటి, పవర్ రంగాలకు చెందిన షేర్లు భారీగా లాభాలను నమోదు చేశాయి. ఎన్‌ఎస్‌ఇలో విప్రో, ఎల్‌టిఐఎం, ఐటిసి, ఎల్‌టి, టిసిఎస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, యుపిఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, బజాజ్‌ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్,



అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిండాల్కో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, ఒఎన్‌జిసితో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, సిప్లా, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హీరోమోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకి, కోల్ ఇండియా, ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్, డాక్టర్ రెడ్డీస్, గ్రాసిమ్ ఇండియా, అపోలో హాస్పిటల్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, టైటాన్, దివీస్ ల్యాబ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## రియల్ ఎస్టేట్‌పై కేంద్రం నజర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** కేంద్రంలోని బిజెపి సర్కారు ముందు నుంచి నల్లధనం కట్టడిపై కఠినవైఖరి అనుసరిస్తూ వస్తోంది. పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట వేసేందుకు వివిధ రకాలుగా ప్రయత్నిస్తోంది. అయితే ఈ తరహా కార్యకలాపాలకు స్వర్గధామంగా వెలుగొందుతున్న రియల్ ఎస్టేట్ రంగంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో లెక్కల్లో చూపని నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి ప్రకటించారు. ఇందుకోసం వివిధ కీలక చట్టాలకు ఇప్పటికే సవరణలు చేసినట్లు పార్లమెంట్‌లో లేవనెత్తిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అవసరాలకు అనుగుణంగా మరింత దూకుడు పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ తరహా లావాదేవీల్లో నగదు చెల్లింపులను నివారించడానికి బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా పేమెంట్స్ చేసేందుకు నిబంధనల్లో మార్పులు చేసినట్లు వెల్లడించారు.



20వేల కంటే ఎక్కువ విలువైన రసీదులను నిషేధించే విధంగా సెక్షన్ 269 ఎస్ఎస్‌ను సవరించినట్లు స్పష్టం చేశారు. పారదర్శకతను పెంచేందుకు సెక్షన్ 269టి కింద ఇదే తరహా పరిమితి విధించినట్లు తెలిపారు., పాన్ సమర్పణ, అధిక విలువ కలిగిన లావాదేవీల నివేదన తప్పనిసరి చేసినట్లు వివరించారు. బినామీ లావాదేవీలను నిషేధించడం కోసం 1989లో తీసుకొచ్చిన చట్టానికి 2016లో సవరణలు జరిపినట్లు మంత్రి గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విధమైన ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా జరిగే అవకాశం ఉండడంతో ఆదాయపు పన్ను చట్టం 1961 నిబంధన ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోదాలు, సర్వేలు నిర్వహించడంతో పాటు ఆదాయ అంచనాలు, పన్ను మరియు జరిమానా విధింపులు, అవసరమైతే విచారణ ప్రారంభించడం వంటి పద్ధతులను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.